ప్రజాశక్తి

శుక్రవారం 25 ఆగస్టు 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

కార్పొరేషన్‌లో ఆర్డర్లీ వ్యవస్థ

- అధికారులు, ప్రజా ప్రతినిధుల సేవలో పారిశుధ్య కార్మికులు
- పారిశుధ్యం అధ్వానంగా మారితే వర్కర్ల కొరత సాకు
- 'ఔట్ సోర్సింగ్' నియామకంలో ఉత్తర-దక్షిణలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

ఆర్డర్లీ వ్యవస్థలో గుంటూరు నగరపాలక సంస్థ పారిశుధ్య కార్మికులు, కార్యాలయ సిబ్బంది ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. నగరంలో పారిశుధ్యం మెరుగుదలకు వినియోగించాల్సిన వందలాది మంది పారిశుధ్య కార్మికులు, ఇతర ఔట్‌సోర్సింగ్ సిబ్బంది అధికారులు, ప్రజా ప్రతినిధుల సేవకు పరిమితం అవుతున్నారు. మేయర్ వివిధ హోదాల్లో ఉన్న అధికారులు, బదిలీ అయిన మాజీ కమిషనర్‌లతో పాటు శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ల స్థాయిలోనూ ఇళ్లల్లో నగరపాలక సంస్థ సిబ్బంది పనిచేస్తున్నారు. కొంత మంది జిల్లా ఉన్నతాధికారుల బంగ్లాల్లో కూడా మున్సిపల్

పారిశుధ్య కార్మికులను వినియోగించుకుంటున్నారు.

గుంటూరు నగర పాలక సంస్థలో అధికారిక లెక్కల ప్రకారం 2153 మంది పారిశుధ్య కార్మికులున్నారు. వీరిలో 340 మంది శాశ్వత కార్మికులు, 1813 మంది ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్ ద్వారా నియామకం పొందారు. గుంటూరు నగరంలో 133 నోటిఫైడ్ పేదల వాడలున్నాయి. ఆయా ప్రాంతాల్లో పారిశుధ్య మెరుగుదలకు చర్యలు

▶ 2లో

నేడు బివి రాఘవులు గుంటూరు రాక

రాజకీయ పరిణామాలపై వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో సభ

ప్రజాశక్తి-గుంటూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు- ప్రస్తుత రాజకీయ పరిణామాలపై శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నిర్వహించే సభను జయప్రదం చేయాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు గురువారం ఒక ప్రకటనలో కోరారు. సభకు

▶ 2లో

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు, ప్రస్తుత రాజకీయ పరిణామాలపై

సభ

ప్రధాన వక్త : కామ్రేడ్ బి.వి.రాఘవులు, సిపియం పొలిట్‌బ్యూరో సభ్యులు

వక్త : కామ్రేడ్ సిహెచ్.బాబురావు, సిపియం. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు

25-8-2023 శుక్రవారం మధ్యాహ్నం 3-00 గం॥లకు

శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం, మార్కెట్ సెంటర్, గుంటూరు.

సి.పి.యం.- జిల్లా కమిటీ, గుంటూరు.

ఎస్ఐ పోస్టులకు రేపటి నుండి దేహదారుఢ్య పరీక్షలు

నేటి పరీక్ష వచ్చే నెల 16వ తేదీకి వాయిదా : ఐజి పాల్‌రాజ్

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎస్ఐ పోస్టులకు గుంటూరు పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో జరగాల్సిన దేహదారుఢ్య పరీక్షలు శనివారం నుంచి నిర్వహిస్తామని గుంటూరు రేంజ్ ఐజి పాల్‌రాజు తెలిపారు. శుక్రవారం జరగాల్సిన పరీక్షను వర్షం కారణంగా వాయిదా వేశామని, శుక్రవారం హాజరు కావాల్సిన అభ్యర్థులు వచ్చేనెల 16న హాజరు కావాలని సూచించారు. శనివారం నుంచి జరగాల్సిన షెడ్యూలు ప్రకారం పరీక్షలు యథాతథంగా జరుగుతాయని చెప్పారు. ఈ మేరకు పరీక్షలపై జిల్లా ఎస్‌పి ఆరీఫ్ హఫీజ్‌తో కలిసి జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన అధికారులు, పాఠశాలల ఫిజికల్ డైరక్టర్లతో

▶ 2లో

సమీక్షలు ఇంతటితో పూర్తవలేదు

- పల్నాడు జిల్లాలో అన్ని సీట్లనూ మళ్లీ గెలుస్తాం
- మీడియాతో విజయసాయిరెడ్డి
- వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులతో ముగిసిన అంతర్గత సమావేశాలు

2 లో

విజయవాడ ధర్నాకు వెళ్లవద్దని సిఐటియు నాయకులకు నోటీసులు

పేజీ 5

నేడే

ప్రారంభోత్సవ ఆహ్వానం

కీ॥శే॥ కామ్రేడ్ తేళ్ళ నారాయణ గారు
పాలపర్రు, పెదనందిపాడు మండలం

తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రం
పెదనందిపాడు

ది.25-8-2023 ఉదయం 10 గం॥లకు లావు వారి చెరువు వద్ద, పెదనందిపాడు

ప్రారంభకులు : శ్రీ బి.వి.రాఘవులు
చైర్మన్ సుందరయ్య విజ్ఞానకేంద్రం, హైదరాబాద్

ప్రారంభోత్సవ అనంతరం సభ జరుగును. సభ అధ్యక్షులు :
శ్రీ దొప్పలపూడి రమేష్‌బాబు కన్వీనర్, తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రం

ముఖ్య అతిథులు
శ్రీ కె.ఎస్.లక్ష్మణరావు, శాసనమండలి సభ్యులు
డా॥ లావు రత్తయ్య, చైర్మన్, విజ్ఞాన్ విద్యాసంస్థలు
శ్రీ పిన్నమనేని మురళీకృష్ణ, కన్వీనర్, రాష్ట్ర విజ్ఞాన కేంద్రాలు
శ్రీ పాశం రామారావు, మేనేజింగ్ ట్రస్టీ, గుర్రం జాషువా విజ్ఞానకేంద్రం, గుంటూరు.
శ్రీ నర్రా బాలకృష్ణ, సర్పంచుల సంఘం మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి
శ్రీ దాసరి శేషగిరిరావు, ప్రముఖ పారిశ్రామికవేత్త
శ్రీ ముద్దన రాఘవయ్య గౌరవ అధ్యక్షులు
లావు వెంకటేశ్వర్లు, కల్లూరి నాగేశ్వరరావు కళా పరిషత్
శ్రీమతి తేళ్ళ వినోద, ఉపాధ్యాయ ఉద్యమ నాయకురాలు
శ్రీ గారపాటి రమేష్
అభ్యుదయవాది, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు

శ్రీనివాస కాటన్ అండ్ ఆయిల్ మిల్స్ ప్రై. లిమిటెడ్
వరగాని, పెదనందిపాడు

ముద్దన నగరాజకుమారి
మాజీ ఎంపిపి, పెదనందిపాడు

డా॥ గుర్రం వీరరాఘవయ్య
ప్రిన్సిపాల్, పి.ఎ.ఎస్. కళాశాల
పెదనందిపాడు

దొప్పలపూడి రమేష్‌బాబు
సిపిఎం పెదనందిపాడు శాఖ కార్యదర్శి

నరిశెట్టి ఆచార్యులు, కన్వీనర్
అఖిలపక్ష గుంటూరు ఛానల్ సాధన సమితి

కుర్రా హరిబాబు, కో-కన్వీనర్
అఖిలపక్ష గుంటూరు ఛానల్ సాధన సమితి

జంపని రామారావు
రైతుసంఘం సీనియర్ నాయకులు, పాలపర్రు

బండి శంకరయ్య
బాపట్ల జిల్లా రైతుసంఘం ఉపాధ్యక్షులు

ముద్దన వెంకటేశ్వర్లు
రైతుసంఘం మండల అధ్యక్షులు

చుక్కా యానాదులు
కౌలురైతు సంఘం జిల్లా నాయకులు

కాపు వెంకటసుబ్బారావు
రైతు సంఘం మండల ఉపాధ్యక్షులు

మద్దూరి రమణ
వ్యవసాయ కార్మికసంఘం మండల కార్యదర్శి

ప్రచారంలో కన్నా లక్ష్మీనారాయణ

ముప్పాళ్లలో మహాశక్తి కరపత్రాల ప్రచారం

ప్రజాశక్తి-ముప్పాళ్ల

టిడిపి అధికారంలోకి రాగానే తీసుకువస్తున్న మహాశక్తి పథకం మహిళల అభ్యున్నతికి మార్గదర్శకమని ఆ పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీ నారాయణ అన్నారు. మహాశక్తి పథకం కరపత్రాలు ఇంటింటి ప్రచారాన్ని మండల కేంద్రమైన ముప్పాళ్లలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలనే బృహత్తర లక్ష్యంతో, వైసిపి అరాచక పాలన నుంచి రాష్ట్ర ప్రజలకు విముక్తి కలిగించడమే ధ్యేయంగా చంద్రబాబు నాయుడు తొలివిడతగా మినీ మేనిఫెస్టోను ప్రకటించారని అన్నారు. ఇది ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ, చంద్రబాబును సిఎం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎన్.శౌరయ్య, టిడిపి మండల అధ్యక్షులు బి.నాగేశ్వరరావు, నాయకులు ఎస్.వెంకట్రావు, హకీం, శిలారుద్దిన్ బాష, దేవేంద్రరావు, ఆర్.మధు, కె.జార్జ్, కె.మనోజ్, ఎన్.చిన్నసీతారామయ్య, ఎన్.అంజయ్య, అన్వర్, టి.అంబిక, వందనాదేవి పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్

అసైన్మెంట్ భూమి వివరాలపై జెసి పరిశీలన

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

నరసరావుపేట తహశీల్దార్ కార్యాలయాన్ని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అసైన్మెంట్ భూముల విషయంలో తీసుకొంటున్న చర్యలపై పరిశీలించారు. 2003కు ముందు ప్రభుత్వ ఆర్డినెన్సు ఆధారంగా విఆర్ఒ లాగిన్ నుండి తహశీల్దార్ లాగిన్‌కు పంపే ప్రక్రియను పరిశీలించి తగు సూచనలు చేశారు. బదిలీ అయిన అసైన్మెంట్ భూమి వివరాలు అడిగి తెలుసుకొన్నారు. తహశీల్దార్‌కు వచ్చిన లాగిన్ నోటీసు బోర్డులో ఉంచి 7 రోజుల తర్వాత రెవిన్యూ డివిజినల్ అధికారికి పంపే ప్రక్రియను పరిశీలించి, కొన్ని సలహాలిచ్చారు. జెసివెంట ఆర్డీవో ఎం.శేషిరెడ్డి, తహశీల్దార్ రమణ నాయక్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

ఎస్ఐ పోస్టులకు రేపటి నుండి దేహదారుఢ్య పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

గురువారం సమీక్షించారు. విధులు ఉండే సిబ్బంది నిజాయితీ,నిబద్ధతతో పని చేయాలని, అభ్యర్థులు ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. అభ్యర్థులు ఎట్టి పరిస్థితిల్లోనూ దళారులను నమ్మొద్దని సూచించారు. ప్రతి అభ్యర్థి ఒరిజినల్ ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించుకుని ఇచ్చిన తేదీ ప్రకారం హాజరవ్వాలన్నారు. పరీక్షలు నిర్వహణంతా సిసి కెమెరాల్లో రికార్డు అవుతుందని, ఆ డేటాను టెక్నికల్ విభాగం సిబ్బంది ఎప్పటికప్పుడు స్టోర్ చేయాలని చెప్పారు. సమీక్షలో అడ్మిన్ అడిషనల్ ఎస్‌పి సుప్రజ, ఎఆర్ అదనపు ఎస్పీ కె.కోటేశ్వరరావు, ఎఆర్ డిఎస్‌పి చంద్రశేఖర్‌రావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ బాలసుబ్రమణ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

సమీక్షలు ఇంతటితో పూర్తవలేదు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులతో రాజ్యసభ సభ్యులు, వైసిపి కోస్తా జిల్లాల కో-ఆర్డినేటర్ విజయసాయిరెడ్డి రెండ్రోజులుగా నిర్వహించిన అంతర్గత సమీక్షలు గురువారం ముగిశాయి. నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధుల మధ్య పొరపొచ్చాలేమీ లేవని, రానున్న ఎన్నికల్లో పల్నాడులోని ఏడు నియోజకవర్గాల్లో తిరిగి వైసిపి జెండా ఎగురవేస్తామని అన్నారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట ఎ1 కన్వెన్షన్ సెంటర్‌లో మీడియాతో మాట్లాడారు. సమీక్షలు ఇంతటితో అయిపోలేదని, ప్రతి నియోజకవర్గంలో, మండలంలో వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, గృహసారథులతో సమన్వయ లోపాలుంటే సరిచేసేందుకు సమావేశాలు నిర్వహిస్తామని చెప్పారు. వైసిపి పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో నాయకులు, ప్రజాప్రతినిధులకు ఉన్న భిన్నాభిప్రాయాలను సరిచేసి ఏకాభిప్రాయం సాధించడం కోసమే సమీక్షలని చెప్పారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల మధ్య సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

వచ్చే ఎన్నికల్లో వైసిపి 24 లేదా 25 ఎంపీ స్థానాల సాధించడంతోపాటు గతంలో సాధించిన 151 సీట్లకు ఢోకా ఏమీ ఉండదని జాతీయ స్థాయిలో నిర్వహించి సర్వేల్లో తేలిందని, వైసిపి మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. యువగళం పేరుతో పాదయాత్ర చేస్తున్న లోకేశ్.. రెడ్‌బుక్‌లో అందరి పేర్లు రాస్తున్నానని, ప్రతి ఒక్కరి అంతు తేలుస్తానని అంటూ ఏదేదో మాట్లాడుతున్నారని, ముందు టిడిపి అధికారంలోకి రావాలి కదా? అని అన్నారు. కొడతాం, తిడతాం, అంతు చూస్తాం.. అంటే ప్రజలు ఓట్లు వేయరని, టిడిపి హయాంలో చేసిన మంచి ఏమైనా ఉంటే చెప్పుకుంటూ ఇంకా మంచి చేస్తాం ఇది చేస్తాం అని చెప్పాలేగాని ఇటువంటి సంసృతి పనికిరాదన్నారు. టిడిపి ఒక సంఘ విద్రోహ పార్టీ అని, రౌడీలు, గుండాలు ఉన్న పార్టీ అని దుయ్యబట్టారు. ఇప్పటికే అల్జీమర్స్ వ్యాధితో బాధపడుతున్న చంద్రబాబు పరిస్థితి అయన చెబుతున్న విజన్-2047 నాటికి ఎలా ఉంటుందో ఊహించుకోవాలని ఎద్దేవ చేశారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా 66 పంచాయతీలకు ఉపఎన్నికలు జరిగితే 53 స్థానాలను వైసిపి కైవసం చేసుకుందని, టిడిపి 10, టిడిపి - జనసేన పొత్తు ద్వారా 3 స్థానాల్లోనే గెలిచారని, కుప్పంలో చంద్రబాబు నాయుడు ఇల్లు కడుతున్న ప్రాంతంలో కూడా వార్డు మెంబర్ వైసిపి గెలిచారని అన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే ఋషికొండలో కడుతున్న భవనాలను పడగొడతామని లోకేష్ చెప్పడం అంటే ప్రజల ఆస్తులను ధ్వంసం చేయడం కాదా? అని ప్రశ్నించారు. చంద్రబాబు, లోకేష్‌ది అసూయ, ద్వేషంతో కూడిన పిరికితనమని, చంద్రబాబు వంటి వ్యక్తి ప్రతిపక్ష నేతగా ఉండడం రాష్ట్ర ప్రజల దురదృష్టమని విమర్శించారు. మంత్రి రజినిపై తాను ఆగ్రహం వ్యక్తం చేశానంటూ వచ్చిన వార్తలను విజయసాయిరెడ్డి ఖండించారు. పల్నాడులో ఎంపీ, ఎమ్మెల్యేల సీట్లకు అభ్యర్థులను మారుస్తారా? అని విలేకర్లు ప్రశ్నించగా వారి పనితీరు బ్రహ్మాండంగా ఉందని, మార్పులు చేర్పులు ఏమైనా ఉంటే అ ఆ నిర్ణయం పూర్తిగా అధిష్టానం తీసుకుంటుందని అన్నారు. ముందస్తు ఎన్నికలకు వెళ్లాల్సిన అవసరం లేదని, ఎన్నికల కమిషన్ సిఫార్సులు మేరకే ఎన్నికలు జరుగుతాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యేలు శ్రీనివాసరెడ్డి, శంకర్రావు, బ్రహ్మానాయుడు, జిడిసిసి బ్యాంక్ చైర్మన్ ఆర్.సీతారామాంజనేయులు, పాల్గొన్నారు.

సీనియర్ న్యాయవాది ఐజయ్య మృతి

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

గుంటూరుకు చెందిన సీనియర్ న్యాయవాది, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు చేగూడి ఐజయ్య అనారోగ్యం కారణంగా గురువారం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో మృతి చెందారు. కాకుమాను మండలం తెలగాయపాలెంలో జన్మించిన ఐజయ్య ఏసీ లా కాలేజిలో న్యాయవిద్యను అభ్యసించారు. 1988 నుండి గుంటూరు జిల్లా కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీసు చేస్తున్నారు. ఐజయ్యకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. బార్ అసోసియేషన్‌లోని న్యాయవాదు లందరితో స్నేహశీలిగా ఉండే ఆయన జూనియర్ న్యాయవాదులను వృత్తిపట్ల ప్రోత్సహించే వారు. సివిల్, క్రిమినల్ కేసుల్లో మంచి పేరు సంపాదించారు. ఐజయ్య మృతికి గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.వి.కె.సురేష్, కార్యదర్శి వంశీకృష్ణ, ఉపాధ్యక్షులు దాసరి ఉమామహేశ్వరరావు, ట్రెజరర్ జి.విజయరాజ్‌కుమార్, ఇతర కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు సంతాపం తెలిపారు.

పల్నాడు జిల్లాలో 5,875 మందికి లబ్ధి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

వివిధ కారణాలతో సంక్షేమ పథకాల లబ్ధి పొందని వారికి ద్వైవార్షిక నగదు మంజురును ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయం నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్‌హాలు నుండి వర్చువల్‌గా కలెక్టర్ ఎల్.శివశంకర్, హాజరయ్యారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లాకు సంబంధించి 5,875 మందికి రూ.7.90 కోట్ల మెగాచెక్కును లబ్ధిదార్లకు అందించారు. జగనన్న విద్యా దీవెన కింద 1453 మందికి రూ.2.53 కోట్లు, జగనన్న చేదోడు పథకం కింద 1442 మందికి రూ.1.44 కోట్లు, ఇబిసి నేస్తం పథకం కింద 811 మందికి రూ.1.22 కోట్లు, జగనన్న వసతి దీవెన కింద 1248 మందికి రూ.1.16 కోట్లు, అమ్మఒడి పథకం కింద 605 మందికి రూ.91 లక్షలు, వైఎస్ఆర్ ఆసరా కింద 305 మందికి రూ 57.10 లక్షలు, నేతన్న నేస్తం పథకం కింద 11 మందికి రూ 2.64 లక్షలు మంజూరైనట్లు కలెక్టర్ వివరించారు. జిల్లాలో కొత్తగా 7886 మందికి బియ్యం కార్డులు మంజూరు చేశారు. వీటిల్లో నియోజకవర్గాల వారీగా చిలకలూరిపేట 920, గురజాల 1185, మాచర్ల 1213, నరసరావుపేట 1123, పెదకూరపాడు 1164, సత్తెనపల్లి 1096, వినుకొండ 1185 చొప్పున మంజూరయ్యాయి. కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయాల అధికారి మహాలక్ష్మి, జిల్లా విద్యా శాఖాధికారి స్యామ్యూల్, డిఆర్‌డిఎ పీడీ బాలూనాయక, డిఎస్ఒ పద్మశ్రీ, సాంఘిక సంక్షేమ శాఖాధికారి ఓబుల్ నాయుడు, లబ్ధిదార్లు పాల్గొన్నారు.

కార్పొరేషన్‌లో ఆర్డర్లీ వ్యవస్థ

(మొదటి పేజీ తరువాయి)

తీసుకోవాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు సంబంధిత వర్కర్లను తమ ఇళ్లల్లో పనిచేయించుకోవడం, పారిశుధ్యం అధ్వానంగా ఉండటానికి సిబ్బంది కొరతను సాకుగా చూపడం పరిపాటైంది. ఒక్కో ఇంట్లో ఒకరు కంటే ఎక్కువ మంది కార్మికులను వ్యక్తిగత పనుల కోసం వినియోగించుకుంటున్నారు. గరిష్టంగా నలుగురు ఒకే ఇంట్లో పనిచేస్తున్న పరిస్థితులూ ఉన్నాయి. పలువురు శానిటేషన్ వర్కర్లను కార్పొరేషన్ కార్యాలయంలోనే అటెండర్లుగా వినియోగించుకుంటున్నారంటే పారిశుధ్యంపై ఉన్న అధికారులకు ఉన్న శ్రద్ధ ఏపాటిదో అర్థమవుతుంది. ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులే కాదు... పారిశుధ్య విభాగంలో పనిచేసే ఇన్‌స్పెక్టర్లు, సూపర్‌వైజర్లు కూడా ఇళ్లల్లో పనులు కేటాయించడం గమనార్హం. మొత్తంగా 200 మంది పారిశుధ్య పనుల్లో కాకుండా ఇతరుల వద్ద పని చేస్తున్నారని సమాచారం.

రాష్ట్రంలో ఏ కార్పొరేషన్‌లో లేనంతమంది వర్కర్లు గుంటూరులో ఉన్నారని ఇప్పటికే ప్రభుత్వం గుర్తించింది. దీంతో కొత్త నియామకాలకు కమిషనర్ అనుమతి ఇవ్వడం లేదు. కార్పొరేషన్‌లో ఇష్టానుసారంగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను నియమిస్తున్నారు. ఎటువంటి నోటిఫికేషన్లు లేవు. రాత పరీక్షలు ఉండవు. ఎవరికి నచ్చిన వారిని వారు ఎంపిక చేసుకుని కార్పొరేషన్ నుంచి వేతనాలు చెల్లిస్తున్నారు. రెండున్నర ఏళ్ల క్రితం నూతన కౌన్సిల్ ఏర్పాటైన తర్వాత దాదాపు 110 మందిని నియమించారు. వీరిలో సగం మంది ఎక్కడ పని చేస్తున్నారో కూడా అధికారులకు అంతుబట్టడం లేదు. జీతాలు మాత్రం కార్పొరేషన్ నుంచి ఇస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న కమిషనర్ చేకూరి కీర్తి కొంతమంది ఔట్‌సోర్సింగ్ కార్పొరేషన్ ద్వారా జీతాలిచ్చే ఏర్పాటు చేశారు. 50 మందికి పైగా అనధికారికంగా సిఫార్సులపై ఉత్తర-దక్షిణలతో నియామకం చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. కొంత కాలంగా కార్పొరేషన్‌లో అడ్డగోలుగా ఔట్ సోర్సింగ్ నియామకాలు జరుగుతున్నాయి. వీరికి విద్యార్హత, నిబంధనల ప్రకారం వయస్సు, ఉద్యోగాన్ని బట్టి ఉండాల్సిన చదువు, అనుభవం వంటి ప్రమాణికాలూ పాటించలేదనే విమర్శలు రాగా కమిషనర్ విచారణ చేస్తున్నట్టు తెలిసింది.

నేడు బివి రాఘవులు గుంటూరు రాక

(మొదటి పేజీ తరువాయి)

సిపిఎం పొలిట్‌బ్యూర్ సభ్యులు బి.వి.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు పాల్గొంటారని తెలిపారు. కేంద్రంలోని బిజెపి అధికారంలోకి వచ్చాక నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్ ధరలు పెరిగిపోయాయని, సామాన్యుల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయని పేర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ పేరుతో కారుచౌకగా కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని విమర్శించారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నారని, రాజ్యాంగంలోని లౌకిక, సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతిస్తోందని తెలిపారు. మణిపూర్‌లో 4నెలల నుండి మైనార్టీలు, గిరిజనలపై దాడులు, మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నా ప్రధాని నరేంద్ర మోడీ కనీసం స్పందించి రాష్ట్రాన్ని సందర్శించకపోవడం అన్యాయమని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రం బాటలోనే పయనిస్తోందని, వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించడం, విద్యుత్ ఛార్జీలు పెంచడం దీనిలో భాగమని పేర్కొన్నారు. విభజన చట్టంలోని హామీల అమలుకు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి, విశాఖ రైల్వే జోన్‌కు పోలవరం ప్రాజెక్టుకు, కడప ఉక్కు కర్మాగారానికి రాజధాని అభివృద్ధికి నిధులు కేటాయించకుండా అన్యాయం చేసిన కేంద్రంపై రాష్ట్రంలోని అధికార ప్రతిపక్షాలు పోరాడకుండా బిజెపి విధానాలను సమర్థించడం సరికాదని విమర్శించారు. ఈ నేపథ్యంలో జరిగే సభను ప్రజలు జయప్రదం చేయాలని కోరారు.

దీర్ఘకాలిక కేసుల దర్యాప్తును పూర్తి చేయండి

నేర సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న గుంటూరు జిల్లా ఎస్పి ఆరిఫ్ హాఫీజ్

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

జిల్లాలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వెంటనే పూర్తి చేయాలని జిల్లా ఎస్పి ఆరిఫ్ హాఫీజ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన నేర సమీక్ష సమావేశంలో లాంగ్ పెండింగ్ కేసులను, 2018 సంవత్సరం నుండి ఇప్పటి వరకు జిల్లాలో నమోదైన కేసులకు సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకొని సాధ్యమైనంత వరకు త్వరగా దర్యాప్తు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. స్పెషల్ బ్రాంచ్ అధికారులపై అవినీతి ఆరోపణలకు సంబంధించి విచారణకు అడిషనల్ ఎస్‌పి స్థాయి అధికారిని నియమించి విచారణ అనంతరం వచ్చిన నివేదిక ప్రకారం అవినీతి ఆరోపణలు పాల్పడితే ఎంతటి స్థాయి అధికారులు అయినా సరే శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అవినీతి విషయంలో ఉపేక్షించేది లేదని అధికారులు వారి తీరు మార్చుకోవాలని లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ గారు హెచ్చరించారు. పోలీసు స్టేషన్ వచ్చే ఫిర్యాదు పట్ల మర్యాదగా ఉండాలని వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా పోక్సో యాక్ట్ కేసులు, మహిళలకు సంబంధించిన కేసులు, రోడ్డు ప్రమాదాల కేసులు, ప్రాపర్టీ కేసులు, మిస్సింగ్ కేసులు, మొదలైన కేసుల దర్యాప్తు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గంజాయి విక్ర యాలను సమూలంగా అరికట్ట డానికి పటిష్ట చర్యలు తీసు కోవాలని అధికారులను ఆయన అధికారులను అదేశిం చారు. ఎవరైనా జిల్లా వ్యాప్తంగా చట్ట వ్యతిరేక కార్యకలా పాలకు పాల్పడుచున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎట్టి పరిస్థితుల్లో అలాంటి వారిని ఉపేక్షించేది లేదని చెప్పారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలను పూర్తి స్థాయిలో అరికట్ట డానికి తగిన పటిష్టమైన చర్యలు తీసు కోవాలన్నారు. జైలు నుండి విడుదలైన పాత నేరస్థులపై నిఘా ఉంచాలని, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమ నిస్తూ ఉండాలన్నారు. అదే విధంగా జైలు నుంచి బయ టకు వచ్చిన వారిపై నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. ఏదైనా దొంగతనం జరిగిన వెంటనే సాం కేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని, నేరస్థుడు వదిలిన సాక్ష్యాదారాలు, సిసి కెమెరాల ఫుటేజీలను క్రోడీకరించి ముద్దాయిలను పట్టుకొని, వారి వద్ద నుండి పూర్తిమొత్తంలో దొంగిలించ బడిన సొమ్ము రికవరీ చేయాలన్నారు. మహిళలు, బాలికలు, చిన్నారులు అదశ్యం అయినట్లు పిర్యాదు అందిన వెంటనే ఏ విధమైన అలసత్వం చూపించ కుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో రాత్రిపూట గస్తీ నిర్వహించే సిబ్బందికి సం బంధిత స్టేషన్ ఎస్.హెచ్.ఓ బ్రీఫింగ్ నిర్వహించి పంపా లన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలు ఎక్కువగాజరుగుతున్నాయన్నారు. కనుక బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అదనపు ఎస్‌పిలు, డిఎస్‌పిలు, సిఐలు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

ప్రజాశక్తి-నకరికల్లు: త్రిపురాపురం గ్రామ సమీపాన బెల్లంకొండ బ్రాంచ్ కెనాల్ పక్కన అటవీ ప్రాంతంలో పేకాట స్థావరంపై పోలీసులు పోలీసులు దాడి చేసిన సం ఘటన గురువారం చోటు చేసుకుంది. ఎస్సై బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం పేకాడుతున్న పదిమందిని అదుపులో తీసుకొని వారి వద్ద నుండి 11730 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

మిస్సింగ్ కేసు

ప్రజాశక్తి-తాడేపల్లి: తాడేపల్లికి చెందిన యువతి హైద రాబాద్ నారా యణఖేడ్‌కు చెందిన సతీష్‌కు సంవత్సరం క్రితం ఇన్ స్టాగ్రామ్‌లో పరిచయం ఏర్పడింది. అది కాస్త ప్రేమగా మారింది. దీంతో యువతి తల్లిదండ్రులు తమ అమ్మాయి కనిపించడంలేదంటూ తాడేపల్లి పోలీస్‌స్టేష న్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు విచారిస్తున్నారు.

మారుతి ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రారంభం

ఇండస్ట్రీని ప్రారంభిస్తున్న మంత్రి నాగార్జున, ఎమ్మెల్యే శివకుమార్

ప్రజాశక్తి-తెనాలి

రూరల్ గ్రామం పెదరావూరులో నూతనంగా ఏర్పాటు చేసిన మారుతి ఆగ్రో ఇండస్ట్రీస్ ను శాసన సభ్యులు అన్నాబత్తుని శివ కుమార్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున గురువారం ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో యువతకు ఉపాధి కల్పించే దిశగా పరిశ్రమలు రావడం అభినందనీయమని వారు పేర్కొన్నారు .కార్యక్రమంలో ఎమ్మెల్యే కొటారు అబ్బయ్య చౌదరి, ఇండస్ట్రీ యాజమాన్యం పాల్గొన్నారు.

టిడిపి సీనియర్ కార్యకర్త సత్యానందం మృతి

ప్రజాశక్తి-తాడేపల్లి

ఉండవల్లి అంబేద్కర్ నగర్‌కు చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త బత్తుల సత్యానందం గురువారం అనారోగ్యంతో మృతిచెందారు. సత్యానందం మృతికి మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, తాడికొండ మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, మంగళగిరి టిడిపి సమన్వయకర్త అబద్దయ్య, మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు, జంగాల సాంబశివరావు, అనిత, కొమ్మారెడ్డి కిరణ్, గాదె శ్రీనివాసరావు, సిపిఎం నాయకులు జొన్నా శివశంకరరావు, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, ఈమని రామారావు, కె.ఈశ్వరరెడ్డి, వైసిపి నాయకులు ఎండి గోరెబాబు, మేకా దామేశ్వరరెడ్డి తదితరులు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

రోడ్డు అధ్వానం

పొనుగుపాడు నుండి గుంటూరు హైవేకు వెళ్లే మార్గం

ప్రజాశక్తి - ఫిరంగిపురం

మండలంలోని పొనుగుపాడు నుండి గుంటూరు హైవే రోడ్డుకు వెళ్లే మూడు కిలోమీటర్ల జిల్లా పరిషత్ రోడ్డు అధ్వానంగా ఉంది. ఈ మార్గంలో ఎర్రగుంట్లపాడు, బేతపూడి, గుండాలపాడు, మునగపాడుల నుండి కూడా తరచుగా వాహనాలు తిరుగు తుంటాయి. రోడ్డు సరిగ్గా లేకపోవడంతో వాహనచోదకులు, ప్రయాణికులు అసౌర్యానికి గురువుతున్నారు. ఈ మార్గంలో నడిచే ఆటోలు మరమ్మతులు తప్పట్లేదు. ఉద్యోగాల నిమిత్తం ద్వి చక్రవాహనాలపై వెళ్లే వారు, ఆటోల్లో ప్రయాణించే ప్రయాణికులు, ముఖ్యంగా గర్భిణులకు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయమై గతంలో కలెక్టర్‌కి గ్రీవెన్స్ ద్వారా తెలియజేశామని, వ్యక్తిగతంగా కలిసి అర్జీ కూడా ఇచ్చా మని, అయినా ఎటువంటి ఫలితం లేదని గ్రామస్తులు చెబుతున్నారు. రూ.62 లక్షలకు శాంక్షన్ చేసామని కాంట్రాక్ట్ ఎవరు రాలేదని చెప్తూ ఉన్నారు. దయ చేసి మా గ్రామ ప్రజలను బాధలను గమనించి వెంటనే ఈ రోడ్డుని పునర్ నిర్మించాలని గ్రామ అభివృద్ధి కమిటీ విజ్ఞప్తి చేస్తోంది.

రోడ్డు వేయాలని కోరుతూ గ్రామ అభివృద్ధి కమిటీ ప్రదర్శన

వాహనదారుల ఇబ్బంది..

మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	: 30,853
మిర్చి ఎగుమతి	: 32,242
మిర్చి నిల్వ	: 12,582

మిర్చి ధరలు

రూపాయలలో

334	10,000 - 24,500
నెం.5	16,000 - 22,200
273	19,500 - 19,800
341	12,000 - 21,600
నాన్ ఎసి	
తేజ	9,000 - 24,000
బడిగి	12,000 - 26,000
దేవనూరు డీలక్స్	16,000 - 20,000
తాలుకాయలు	5,000 -14,500
ఎసి	
334	10,000 - 23,000
నెం.5	21,000 - 21,000
341	12,000 - 22,000
4884	20,500 - 20,500
తేజ	11,500 - 24,000
బడిగి	15,100 - 25,500
దేవనూరు డీలక్స్	15,000 - 18,000
తాలుకాయలు	6,000 -13,500

రిజిష్టర్ సేల్‌డీడ్ డాక్యుమెంట్ పోయినది

నా క్లయింట్ గుంటూరుసిటీ, కొరిటెపాడు, చైతన్యపురి, 1వ లైను, డోర్ నెం. 4-22-14రు కాపురస్తుడు లేటు. విప్పల కోటిరెడ్డి గారి కుమారుడు విప్పల సుధాకరరెడ్డి గారి నుండి సంజాయిషీ పొంది తెలియజేయునది. నా క్లయింట్ యొక్క సేల్‌డీడ్ డాక్యుమెంట్ గుంటూరు డి. నరసరావుపేట రి.డి. అమరావతి సబ్ డి. ఇలాకా అమరావతి మండలం, కర్లపూడి శివారు రేమల్లె గ్రామపంచాయతీ ఏరియాలో చేరిన కర్లపూడి గ్రామం తాలూకు డి.నెం. 343/1 య. 1-00 సెంట్లున్నూ, డి.నెం. 343/3 య. 3-00 శెంట్లున్నూ, డి.నెం. 344/1ఎ య.0-94 శెంట్లున్నూ, డి.నెం. 344/1సి య.0-43 శెంట్లున్నూ వెరశి అన్ని నెంబర్లు తాలూకు మింజుమలె మా క్లయింటు హక్కుగల య.3-27 శెంట్లు భూమిలో గీయించుకున్న ప్లాను దాఖలా నెం. 76రు ప్లాటు చ.గ. 128లు ఖాళీ నివేశన స్థలంకు సంబంధించిన డాక్యుమెంట్ నెం. 4597 ది. 12-8-2023న 14వ మైలు సెంటర్ నందు జిరాక్స్ కానీ కోసం రాగా ఎక్కడో జారిపోయినది. నా క్లయింటు చుట్టుపక్కల వెతగ్గా కనిపించలేదు. ఆ ప్రాంతంలో అందరినీ అడిగిననూ సదరు డాక్యుమెంట్ ఆచూకీ తెలియలేదు. డాక్యుమెంట్ దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

విప్పల సుధాకరరెడ్డి,
తండ్రి : లేటు. కోటిరెడ్డి
సెల్ : 9010816666

నీలగిరి కోటయ్య, ఎం.ఎ., బి.యడ్.,యల్‌యల్.బి.,
న్యాయవాది,
అమరావతి (గ్రా.& మం)
పల్నాడుజిల్లా.
సెల్ : 9963014598

వేలం ప్రకటన

IN THE COURT OF THE IV ADDL. SENIOR CIVIL JUDGE, GUNTUR
E.P. No. 55 / 2019 in O.S. No. 699/ 2010
Between:
M/s. Kalpataruvu Chits Rep. by its GPA Holder. ...DHR
And
1) Desireddy Siva Rama Krishna Reddy, 2)Kotha Purnachandra Rao ...JDR's.

పైనెంబరు ఇ.పి.లో ఇస్తిహారు జారీకాబడి జప్తు ఖాయమైన 2వ జె.డి.ఆర్.తాలూక ఆస్తిని వేలం వేయుటకు శ్రీకోర్టువారు **ది.11-09-2023**వ తేదికి వాయిదావేసినారు. కావున వేలంపాటలో పాల్గొన దలచినవారు వాయిదారోజున **ఉ॥గం॥ 10-30ని॥**లకు పై కోర్టు వారి ఎదుట హాజరై వేలంపాటలో పాల్గొని పాట పాడు కొనవచ్చును. కోర్టువారి షరతులకు లోబడి పాటజరుగును.

Schedule:Property situated at Guntur Dt., & Sub-Dt., GMC limits, Near Gandhi Statue, Koritipadu, 3rd Lane, Ramannapet, Munispal Old Ward No.1,New Ward No. 2, Block No. 7, T.S.No.456, Door No:4-3-46, Asst. No.6289, R.C.C.House bounded by **East:** House belonging to Potti Hanumantha Rao,27.6 Ft. **South:**Galli Bazar-28.6Ft.,**West:**Muncipal Road-27.6Ft.,**North:**Property belonging to Bijinepalli Venkateswra Rao and others-28Ft.Within these boun-daries an extent of 87 ½ Sq. Yards of site and R.C.C Daba house with Madras bars consisting of ground floor and first floor with all appurtenances therein.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
డి.హెచ్.ఆర్ విలువ రూ.26,00,000/-
అమీనా విలువ రూ.60,00,000/-
వేలం వాయిదా ది.11-09-2023
ఫర్దర్ హియరింగ్ ది.18-09-2023.

కళ్యాణం కృష్ణమూర్తి, డి.హెచ్.ఆర్. తరపు అడ్వకేట్, సీతారామ్ నగర్, 5వ లైను, గుంటూరు. సెల్: 9440260914

ORDER 21 RULE 66 NOTICE
IN THE COURT OF THE HON'BLE
II ADDL.DIST. JUDGE: GUNTUR
E.P.No:632/2017 in Dispute No:92/2012

Between:
M/s.Kalpataruvu Chits Rep.by its Foreman S.Srinivasa Reddy ….D.H.R
And
1)K.Purna Chandra Rao,
2)Kotha Chenchu Punnamma,
3)Kota Venkata Ratnam,
4) D.Siva Rama Krishna Reddy…. J.D.R's

To.
J.D.R.No-1: Kotha Purna Chandra Rao, S/o.Satyanarayana, R/o.Door No: 4-3-46, 3rd lane Ramannapet, Koritipadu, Guntur-522007

పై నెంబరు E.Pలో జె.డి.ఆర్-1 అయిన మీకు Order 21 Rule 66 నోటీసు పంపిననుముట్టనందున మీకు నిమిత్తము శ్రీకోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ఆర్డరు వేస్తూ ది:04-09-2023కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని,మీ తరపు వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణ లు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది:04-09-2023

కళ్యాణం కృష్ణమూర్తి,
డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాది,
సీతారామ్ నగర్ 5వలైను, గుంటూరు.
సెల్: 94402 60914

IN THE HIGH COURT FOR THE STATE OF TELANGANA AT HYDERABAD
I.A. No. **2** OF **2023**
in
A.S. No. **656** OF **2012**

Between:
J. Susheela ...Petitioner/Appellant
AND
G. Srinivas ...Respondent/Respondent

To
Sri G. Srinivas, Slo Venkateswara Rao, Aged about 45 years,Occ.: Cinema Producer, R/o H.No. 5-71-1, III Lane, Parndaripuram, Guntur, Guntur District.

NOTICE

Take Notice that the above Appellant has filed A.S.No. 656 of 2012 against Judgment and Decree in O.S.No.89 of 2008 passed by the II Additional Senior Civil Judge, Ranga Reddy dated 06.04.2011. The above appeal is posted to 08-09-2023 for your appearance. Hence appear before the Hon'ble High Court for the State of" Telangana at Hyderabad on **08-09-2023** at **10.30** am either in person or tnrougn the Counsel or else the matter will be decided as per law.

(BY ORDER OF THE COURT)
Smt. S. ANNAPURNA
Advocate
H.No.13-6-439/1/A/29, Balaji Nagar, Gudimalkapur, Hyderabad-6

న్యూఢిల్లీ సదస్సులో పాల్గొన్న గోపాలరావు, మహేష్

మరోదశ ఉద్యమానికి సమాయత్తం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

దేశవ్యాప్తంగా రైతు సమస్యలపై మరోదశ ఉద్యమానికి సమాయత్తం కావాలని కర్షక, కార్మిక అఖిలభారత సదస్సు పిలుపునిచ్చింది. న్యూఢిల్లీలోని టల్కటొర స్టేడియంలో గురువారం జరిగింది. సదస్సులో ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి వై.గోపాలరావు, కౌలురైతు సంఘం పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు పి.మహేష్ పాల్గొన్నారు. రైతు ఉద్యమం సందర్భంగా రైతులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించి మోసం చేసిందని మహేష్ పేర్కొన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం అన్ని పంటలకు మద్దతు ధరలు ప్రకటించడంతోపాటు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం, రైతులకు రుణవిముక్తి చట్టం తేవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని, వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగింపు ఆపాలని, నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని, కనీస వేతనం చట్టం అమలు చేయాలని, స్కీం వర్కర్స్‌కు రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం దేశవ్యాప్తంగా రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమిస్తామన్నారు.

ఈ-క్రాప్ నమోదు, యాప్ పరిశీలనలో జెసి శ్యామ్‌ప్రసాద్

ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి : జెసి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ఖరీఫ్‌లో వర్షాలు సకాలంలో పడక ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ప్రత్యామ్నాయ పంటల సాగు చేయాలని రైతులకు పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ సూచించారు. ఈ-క్రాప్ నమోదు క్షేత్రస్థాయి పరిశీలన కోసం నరసరావుపేట మండలం యలమందకు గురువారం వచ్చిన ఆయన స్థానిక రైతులతో మాట్లాడారు. వ్యవసాయ శాఖ నూతనంగా తెచ్చిన యాప్‌లో జియో ఫెన్సింగ్ విధానం వచ్చిన విషయం తెలుసుకొని దాని వలన రైతులకు కలిగే ప్రయోజనాలను తెలియ జేయాలని సూచించారు. అనంతరం రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించి, రైతులతో మాట్లాడారు. పిఎం కిసాన్ పథకం నమోదులో ఇబ్బందులను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కౌలురైతులకు పంట రుణాలిప్పించాలని చెప్పారు. రైతుల ఆధార్ సీడింగ్, అప్‌డేట్, ఇకెవైసిని వెంటనే పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి మురళి, శాస్త్రవేత్త రమేష్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేసిన వార్డు సభ్యులు

ప్రజాశక్తి - రెంటచింతల : మండలంలోని తుమ్మకోట 14వ వార్డు సభ్యునిగా దేవనబోయిన రామయ్య, మల్లవరం ఐదో వార్డు సభ్యురాలుగా గువ్వల శ్రీదేవి గురువారం ప్రమాణస్వీకారం చేశారు. వీరి ప్రమాణస్వీకారంతో మండలంలోని 11 గ్రామాల్లో 132 మంది వార్డు సభ్యులున్నట్లు కార్యదర్శి వెంకయ్య తెలిపారు.

ఆర్థిక భారంగా ఊరు దూరం..

- పనులకు వెళ్లాలంటే రూ.వంద ఖర్చుపెట్టాల్సిందే
- పాఠశాల ఫీజులకు పోటీగా రవాణా ఛార్జీలు
- గుంతల రోడ్డు.. దారంతా చీకటి..
- పాముల భయం.. మందు బాబుల ఆవాసం
- ఇదీ టిడ్కో ఇళ్ల నివాసితుల బతుకు చిత్రం

దొరుకుతుందో లేదో తెలియని పనికి వెళ్లాలంటే రూ.100 ఖర్చు చేయాలి. పని దొరికితే రూ.నాలుగైదు వందలు వస్తాయి. లేకుంటే ఉట్టి చేతుల్తో ఉసూరుమంటూ వెనక్కు రావడమే..

పిల్లల్ని చదివించుకోవాలంటే స్కూలు ఫీజులతో సంబంధం లేకుండా ఛార్జీల కోసమే ఏడాదికి రూ.పది వేల వరకూ ఖర్చు చేయగలిగే స్తోమత ఉండాలి..

రాత్రి అయ్యిందంటే ఆ మార్గంలో ప్రయాణం భయంభయమే.. ఎటు నుండి పాములు వస్తాయో.. ఎక్కడ మందు బాబులు మాటు వేసి ఉంటారో తెలియదు...

ప్రజాశక్తి - చిలకలూరిపేట

పెద్దలు పనికి పోవాలన్నా.. పిల్లలు బడికి వెళ్లాలన్నా.. చేతులు తడుముకోవాల్సిందే.. చికటి పడిన తర్వాత రాకపోకలు సాగించాలంటే భయ పడాల్సిందే. ఎవరైనా చనిపోతే అంత్యక్రియలకు అల్లాడాల్సిందే.. ఇదీ పట్టణానికి ఎనిమిది కిలోమీటర్ల దూరంలోని టిడ్కో గృహాల్లో నివాసితుల కష్టాలు. ఇళ్లయితే నిర్మించారుగాని రవాణా, భద్రత అంశాలను ప్రజాప్రతినిధులు, అధికారులు విస్మరించారు. దీంతో ఇక్కడ నివాసం ఉంటున్న వారు యతన పడుతున్నారు.

ఛార్జీల భయం

ఎన్ఆర్‌టి సెంటర్ నుండి సింగ్ నగర్ దాటిన తర్వాత సుమారు 8 కిలోమీటర్ల దూరంలోని పొలాల్లో 5280 టిడ్కో ఇళ్లను నిర్మించారు. వీటిల్లో సుమారు 3500-4000 కుటుంబాలు ఇళ్లల్లోకి చేరారు. వీరంతా పేద కుటుంబాలు కావడంతో ఏరోజుకారోజు పని చేసుకుంటేనే పూట గడస్తుంది. వీరు పనులకు వెళ్లాలంటే సొంత వాహనాలపై వెళ్లి రావాల్సి ఉంటుంది. వాహనాలు లేనివారు ఆటోల మీద ఆధారపడాల్సిందే. సొంత వాహనాలైతే పెట్రో ధరల భారం.. ఆటోల్లో అయితే ఒక్కొక్కరికి రూ.50-

మద్యం దుకాణం

100కు తగ్గకుండా ఛార్జీ ఉంటోంది. పది మంది కలిసి మాట్లాడుకుంటే ధర తగ్గుతోంది. రాత్రివేళల్లో అయితే ధరలు ఇంకా ఎక్కువగా ఉంటున్నాయి. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లాలంటే ఒక్కొక్కరికి నెలకు రూ.900 వరకూ ఖర్చవుతోంది. వీటిని దృష్టిలో పెట్టుకుని ఆర్‌టిసి రవాణా సదుపాయం ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఉదయం 7, 9 గంటలకు సాయంత్రం 5 గంటలకు, రాత్రి 7 గంటలకు ఒకసారి బస్సు నడపాలని స్థానికులు కోరుతున్నారు.

ఒక్క వీధి లైటు లేదు..

టిడ్కో ఇళ్లకు వెళ్లే రహదారి గుంతలమయమై రాకపోకలకు ఇబ్బందిగా మారడం ఒకెత్తయితే విద్యుత్ సదుపాయం లేకపోవడంతో చీకట్లో ప్రయాణం భయంభయంగా సాగుతోంది. పండరిపురంలోని వాటర్ ట్యాంకుల నుండి సింగ్ నగర్ వరకు 10 విద్యుత్ స్తంభాలకు లైట్లు ఉన్నా అక్కడి నుండి టిడ్కో ఇళ్ల వరకు ఉన్న 54 విద్యుత్ స్తంభాలకు లైట్లు లేకపోవడంతో అంధకారంగా ఉంటోంది. దీంతో చీకటి పడ్డాక ఈ మార్గంలో రాకపోకలు సాగించేందుకు పొలాల మధ్యన కావడంతో పాముల భయం వెంటాడుతోంది. మరోవైపు ఇదే మార్గంలో సింగ్ నగర్ వద్ద మద్యం షాపు ఉండడంతో అక్కడ మద్యం కొనుగోలు చేసిన వారంతా సమీపంలోని పొలాల్లో, రోడ్డు పక్కన కూర్చుని మద్యం సేవిస్తున్నారు. దీంతో మహిళలు రాకపోకలకు తీవ్ర అసౌకర్యానికి, ఆందోళనకు గురవుతున్నారు. ఈ పరిస్థితుల్లో కనీసం సిసి కెమెరాలు, పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. టిడ్కో ఇళ్లు, బైపాస్ వద్ద సిసి కెమెరాలు పెట్టడంతోపాటు ఒక పోలీస్ అవుట్ పోస్టునూ ఏర్పాటు చేయాలంటున్నారు.

చావుకొస్తున్న అంత్యక్రియలు

శ్మశాన వాటిక లేకపోవడం టిడ్కో గృహాల్లోని వారు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యగా ఉంది. ఎవరైనా చనిపోతే అంత్యక్రియలు తమ చావుకొస్తున్నాయని

రహదారి దుస్థితి

ఇక్కడివారా వాపోతున్నారు. ముస్లిములైతే 13 కిలోలమీటర్ల దూరంలో ఉన్న రూరల్ పోలీస్‌స్టేషన్ వద్ద ఖబరిస్థాన్‌కు మృతదేహాన్ని తీసుకెళ్లాలి. ఇతరులు 9 కిలోమీటర్ల దూరంలోని ఆర్‌టిసి బస్టాండ్ వద్దనున్న శ్మశాన వాటికలకు తీసుకెళ్లాలి. ఇందుకోసం వాహనాలకు రూ.10 వేల వరకూ అవుతోందని ఇక్కడివారు చెబుతున్నారు. ఈ సమస్యలన్నింటినీ గతంలోనే సిపిఎం చేపట్టిన పరిశీలనలో గుర్తించి అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించారు. చేస్తామంటున్నారేగాని చర్యలు మాత్రం చేపట్టలేదు. ఈ ప్రాంతంలో సందర్శన కోసం అధికారులు, ప్రజాప్రతినిధులకు వచ్చిన పలుమార్లు తాముసైతం సమస్యలను ఏకరువుపెట్టినా పరిష్కారం కావడం లేదని స్థానికులు వాపోతున్నారు.

భవన నిర్మాణ కార్మికుల పోరాటాకు అండ

- రౌండ్‌టేబుల్ సమావేవంలో రాజకీయ పార్టీల ప్రకటన
- 1, 5 తేదీల్లో మంత్రులకు సామూహిక రాయబారం

కార్యక్రమాల నిర్వహణకు నిర్ణయం

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న గుంటూరు విజయ్‌కుమార్

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

భవన నిర్మాణ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి వారి సంక్షేమం కోసం పాటు పడాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన స్థానిక పుతుంభాక భవన్‌లో భవన నిర్మాణ కార్మిక, ఇతర అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి భవన నిర్మాణ కార్మిక సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు ఎ.ప్రసాదరావు అధ్యక్ష వహించారు. విజయ్‌కుమార్ మాట్లాడుతూ కార్మిక చట్టాలకు రాష్ట్ర ప్రభుత్వం తిలోదకాలిస్తోందని, చట్ట ప్రకారం రావాల్సిన బకాయిలను నిలిపేసిందని విమర్శించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నామయని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉండాల్సిన బాధ్యత అన్ని పార్టీలపైనా ఉందన్నారు. కార్మికుల పక్షాన పోరాటాలకు సిపిఎం ఎల్లపుడూ సిద్ధంగా ఉంటుందని చెప్పారు. టిడిపి అధికార ప్రతినిధి పి.వెంకట కోటయ్య మాట్లాడుతూ వైసిపి ప్రజా వ్యతిరేక విధానాలతో నిరంకుశంగా పాలిస్తోందన్నారు. కార్మికుల న్యాయమైన సమస్య పరిష్కారం కోసం పోరాటాల్లో కలిసి వస్తామన్నారు. జనసేన నాయకులు ఆర్.సుమన్ మాట్లాడుతూ ప్రజలు తమ హక్కుల కోసం పోరాడకుండా ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడుతోందని విమర్శించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిలార్ మసూద్ మాట్లాడుతూ భవన నిర్మాణం పైనే ఎన్నో వేల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని, కార్మికులతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాడమాడుతోందని అన్నారు. ఒక్క పల్నాడు జిల్లాలోనే కార్మికులకు సంక్షేమ శాఖకు సంబంధించి రూ.7 కోట్ల క్లెయిములు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం వచ్చేనెల 1న స్థానిక మంత్రి అంబటి రాంబాబు, 5న మంత్రి విడుదల రజినికి సామూహిక రాయభార కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. తమకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతుగా నిలవాలని కోరారు. సమావేశంలో జనసేన నాయకులు కె.సాంబశివరావు, టిడిపి నాయకులు ఎ.నాగేశ్వరావు, డి.శ్రీనివాస్, ఐద్వా నాయకులు జి.ఉమశ్రీ పాల్గొన్నారు.

చంద్రయాన్-3 విజయవంతంపై అభినందన

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

ప్రపంచం మొత్తం అబ్బురపడేలా చంద్రయాన్-3 చంద్రునిపై దిగటం ఎంతో గర్వకారణమని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ అన్నారు. ఈ విజయానికి కారణమైన ఇస్రో శాస్త్రవేత్తల బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇది భారత ప్రజల విజయమన్నారు.

విజయవాడ ధర్నాకు వెళ్లవద్దని

సిఐటియు నాయకులకు నోటీసులు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్‌చ తాడేపల్లి

ఆగస్టు 25న విజయవాడలో సిఐటియు ఆధ్వర్యంలో జరిగే వీఆర్‌ఏల మహా ధర్నాకు వెళ్లవద్దంటూ మంగళగిరి రూరల్ పోలీసులు సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం రవికి, తాడేపల్లిలో సిఐటియు నాయకులు వేముల దుర్గారావుకు గురువారం సాయంత్రం నోటీసులు ఇచ్చారు. ధర్నాకు వెళితే చర్యలు తీసుకుంటామంటూ నోటీసులో పేర్కొన్నారు.

ఎం రవికి నోటీసు ఇస్తున్న పోలీసు

దుర్గారావుకు నోటీసు ఇస్తున్న పోలీసు

విజయవాడలో నేడు విఆర్‌ఎల మహాధర్నా

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

గ్రామ రెవెన్యూ డిపార్ట్మెంట్లో పనిచేసే వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలని 25న విజయవాడలో ధర్నాను జయప్రదం చేయాలని సంఘం గౌరవాధ్యక్షులు వేముల దుర్గారావు పిలుపిచ్చారు. గురువారం ఎంటిఎంసి పరిధి తాడేపల్లి తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ సతీష్‌కు విఆర్‌ఎలతో కలసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతు రెవెన్యూ కార్యాల యాలలో పనిచేస్తూ, పేరుకు పార్ట్ టైం ఉద్యోగులుగా ఉన్న, రాత్రి, పగలు తేడా లేకుండా ప్రజల సమస్యల పరిష్కారం అయ్యేందుకు ప్రముఖ పాత్ర పోషిస్తున్న వీఆర్‌ఏలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రతిపక్ష నేతగా ఉన్నపుడు విఆర్‌ఎల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయినాక కూడా సమస్యలు పరిష్కరించలేదన్నారు. తెలంగాణా రాష్ట్రం మాదిరిగా విఆర్‌ఎలకు పె స్కేల్ వర్తింపచేయాలని, అర్హులైన వారికి విఆర్‌ఒలగా ప్రమోట్ చేయాలని, నామినీలుగా పనిచేస్తున్న వారిని విఆర్‌ఎలగా నియమించాలన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం విజయవాడలో నిర్వహించే ధర్నాలో విఆర్‌ఎలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో వీఆర్‌ఏలు ఎస్.కె సుభాని, బాబురావు, ఈ పూరి ప్రతాప్, రామారావు, హనుమంతరావు పాల్గొన్నారు.

యానిమేటర్ల జీపుజాతాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - కొల్లిపర

యానిమేటర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని యానిమేటర్ల ఉద్యోగుల సంఘం, జిల్లా సిఐటియు గౌరవ అధ్యక్షులు దండ లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రమైన కొల్లిపరలో యానిమేటర్ల సంఘం అధ్యక్షురాలు సామ్రాజ్యం అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ యానిమేటర్ల కు రు.26000 వేతనం ఇవ్వాలని, యానిమేటర్లకు పెట్టిన మూడు సంవత్సరాల కాలపరిమితి, 45 సంవత్సరాల వయోపరిమితిని రద్దు చేయాలని కోరారు. స్వయం సహాయక గ్రూపుల్లో జరిగిన అవకతవకలకు యానిమేటర్లను బాధ్యులు చేయడం సరికాదన్నారు. యానిమేటర్ల జీతాలు వారి పర్సనల్ ఖాతాలో వేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్‌లు, ప్రమాద బీమా అమలు చేయాలన్నారు. ఈనెల 23 నుండి 30 తేదీ వరకు జరిగే జీపు జాత కార్యక్రమాన్ని మండలం యానిమేటర్లు అందరూ కలిసి జయప్రదం చేయాలని కోరారు. యానిమేటర్ల జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి మాట్లాడుతూ క్వాలిఫికేషన్ బట్టి పదోన్నతి కల్పించాలన్నారు. గ్రేడింగ్ పద్ధతి మానుకొని మగవారిని కూడా యానిమేటర్లుగా కొనసాగించాలని కోరారు . ఈ సందర్భంగా యానిమేటర్ల మండల నూత నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా సామ్రాజ్యం, స్వాతి, ఉపాధ్యక్షులుగా సువార్త, సహాయ కార్యదర్శిలుగా నాగదుర్గ , దాసు కోశాధికారిగా సీయోను గౌరవాధ్యక్షులుగా కోటా చంద్రశేఖర్ ను ఎన్నుకున్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో చంద్రమోహన్ ఏపిఎం ప్రియదర్శినికి అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ములకా శివసాంబిరెడ్డి, మండల సిఐటియు నాయకులు కోటా చంద్రశేఖర్ యానిమేటర్లు పాల్గొన్నారు.

కొల్లిపరలో యానిమేటర్లను ఉద్దేశించి మాట్లాడుతున్న దండా లక్ష్మీనారాయణ

వ్యర్థాల నిర్వహణ పక్కాగా జరగాలి

ఈ- ఆటోలను ఇంటింటి చెత్త సేకరణకు మాత్రమే ఉపయోగించాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలో వ్యర్థాల సేకరణ ప్రణాళికాబద్ధంగా జరగాలని, పారిశుధ్య నిర్వహణపై ప్రజల నుండి అనేక ఫిర్యాదులు అందుతున్నాయని, నిర్లక్ష్యంగా ఉండే అధికారులు, సచివాలయ కార్యదర్శులపై కఠిన చర్యలు తప్పవని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. గురువారం జిఎంసి కౌన్సిల్ హాల్లో ప్రజారోగ్య, ఇంజినీరింగ్, హౌసింగ్ అధికారులతో పారిశుధ్యం, ఈ-ఆటోల నిర్వహణ, వినియోగం, గడపగడపకు మన ప్రభుత్వం పనుల పురోగతి, జగనన్న లే అవుట్స్‌లో ఇళ్ళ నిర్మాణ పనులు తదితర అంశాలపై సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లు, ఎమినిటీ సెక్రెటరీలతో సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పారిశుధ్య పనులు పక్కాగా చేపట్టాలని, ఇంటింటి చెత్త సేకరణకు ఈ-ఆటోలను కేటాయించినా కొన్ని ప్రాంతాల్లో పారిశుధ్య పనులు మెరుగ్గా జరగట్లేదన్నారు. ప్రధాన రోడ్ల వెంబడి వ్యర్థాల కుప్పలు ఉంటున్నాయన్నారు. ఈ-అటోలను కేవలం ఇంటింటి చెత్త సేకరణకు మాత్రమే వినియోగించాలని, సెకండరీ కలెక్షన్‌కు వినియోగిస్తే సంబంధిత శానిటేషన్ కార్యదర్శి, ఇన్స్పెక్టర్ లపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నగరంలో ఇక నుండి ఉదయం 6 గంటల నుండే చెత్త సేకరణ ప్రారంభించాలన్నారు. గ్యాంగ్ వర్క్ సమయంలో స్థానిక కార్పొరేటర్లతో సమన్వయం చేసుకోవాలని, గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ల వద్ద ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించాలన్నారు. వార్డుల వారీగా గడప గడపకు మన ప్రభుత్వంలో ఆమోదించిన అభివద్ధి పనులను ఏఈలు మరింత వేగంగా చేపట్టాలని, బిల్స్ కూడా అప్‌లోడ్ చేయాలన్నారు. జగనన్న లేఅవుట్స్‌లో ఇళ్ల నిర్మాణ పనులపై సమీక్ష చేసిన కమిషనర్ కాంట్రాక్టర్లు ఇచ్చిన టార్గెట్ మేరకు పనులు చేయట్లేదని, నోడల్, హౌసింగ్ అధికారులు మరింత బాధ్యతగా పర్యవేక్షించాలని ఆదేశించారు. సమావేశంలో ఎస్.ఈ. భాస్కర్, డిప్యూటీ కమిషనర్ డి.రవీంధ్ర, హౌసింగ్ పి.డి. వేణు గోపాల్, ఈ.ఈ. శంకర్రావు, ఎం.హెచ్.ఓ. డాక్టర్ భాను ప్రకాష్, ఈ.ఈ.లు సుందరరామిరెడ్డి, కొండారెడ్డి, కోటేశ్వరరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్

కొనసాగుతున్న ఇఎస్‌ఐ క్యాంపు

ప్రజాశక్తి-గుంటూరు

నగరపాలక సంస్థలో విధులు నిర్వహించే అవుట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతతో కృషి చేస్తున్నామని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. గురువారం జిఎంసి ప్రధాన కార్యాలయంలో జరుగుతున్న ఈఎస్ఐ కార్డుల అప్‌డేషన్ క్యాంప్‌ను అదనపు కమిషనర్, డిప్యూటీ కమిషనర్, ఎస్ఈలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈఎస్ఐ నూతన నిబంధనల ప్రకారం కార్మికులందరూ తప్పనిసరిగా తమ ఈఎస్ఐ కార్డులను కుటుంబ సభ్యుల ఆధార్ కార్డ్‌లతో అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. శుక్రవారం వరకూ ఆప్కాస్ అధికారులు, సిబ్బంది సహకారంతో ప్రత్యేక క్యాంపు ఏరఆపుట చేశామని, అవసరమైతే మరో రెండ్రోజులు ఉండేలా చూస్తామన్నారు. కొందరు కార్మికులు పిఎఫ్ ఖాతాలకు సంబంధించి ఫిర్యాదులు చేశారని, అటువంటి వారు కూడా ఈ క్యాంప్‌లోనే ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో అర్జీలు ఇస్తే త్వరలో పరిష్కారనికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ పెద్ది రోజా, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు. సిహెచ్.శ్రీనివాస్, డి.రవీంధ్ర, ఎస్.ఈ. భాస్కర్, ఎంహెచ్ఓ డాక్టర్ భాను ప్రకాష్, మేనేజర్ శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్

క్యాంపును సందర్శించిన మేయర్

నగర మేయర్ కావటి శివనాగమనోహర్‌నాయుడు గురువారం ఇఎస్ఐ క్యాంపును సందర్శించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజారోగ్య రక్షణ, నగరంలో మౌలిక వసతుల కల్పనలో జిఎంసి కార్మికులు తమ ఆరోగ్యాన్ని పణంగా పెట్టి పనిచేస్తున్నారని వారి సంక్షేమానికి అన్ని చర్యలూ తీసుకుంటామని చెప్పారు. త్వరలో కార్మికులందరికీ మెగా మెడికల్ క్యాంపు నిర్వహించి సమగ్ర వైద్య పరిక్షలు చేయిస్తామన్నారు.

ప్రారంభానికి సిద్ధమైన తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

పెదనందిపాడులోని నూతనంగా నిర్మించిన తేళ్లనారాయణ విజ్ఞాన కేంద్రాన్ని శుక్రవారం ఉదయం 10గంటలకు హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఛైర్మన్ బివి రాఘవులు ప్రారంభిస్తారని తేళ్లనారాయణ విజ్ఞాన కేంద్రం కన్వీనర్ దొప్పలపూడి రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, రాష్ట్ర విజ్ఞాన కేంద్రాల కన్వీనర్ పిన్నమనేని మురళికృష్ణ, విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య, గుంటూరు జాషువా విజ్ఞాన కేంద్రం ట్రస్టీ పాశం రామారావు, ప్రముఖ పారిశ్రామిక వేత్త దాసరి శేషగిరిరావు, ముద్దన రాఘవయ్య, నర్రా బాలకృష్ణ, తేళ్ళ వినోద, గారపాటి రమేష్ పాల్గొంటారని తెలిపారు. ప్రారంభోత్సం, సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు అయ్యి జయప్రదం చేయాలని రమేష్ కోరారు.

అక్రమ నిర్మాణానికి నోటీసులు

ప్రజాశక్తి-తాడేపల్లి

నిబంధనలకు విరుద్ధంగా ఉండవల్లిలోని గుంటూరు ఛానల్ కరకట్టను ఆనుకుని నిర్మించిన అక్రమ కట్టడం యజమానికి ఇరిగేషన్ అధికారులు గురువారం నోటీసులు జారీ చేశారు. ఇరిగేషన్ స్థలంలో నిర్మించిన భారీ కట్టడాన్ని స్వచ్ఛందంగా తొలగించాలని నోటీసులో పేర్కొన్నారు. లేకపోతే తామే చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని నోటీసులో పేర్కొన్నారు.

27న ఉచిత కోచింగ్

ప్రజాశక్తి-తాడేపల్లి

27వ తేదీ ఆదివారం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు తాడేపల్లి పట్టణంలోని అమరావతి ఐకాన్‌లో గణితంలో ప్రాథమిక అంశాలు, మెళకువలపై ఉచిత కోచింగ్ శిక్షణ ఇస్తున్నట్లు మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం కోశాధికారి గాదె సుబ్బారెడ్డి తెలిపారు. అమరావతి మెడిటేషన్ హాల్లో జరిగే ఈ అవకాశాన్ని 7 నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. ఇతర వివరాలకు పి.కోటేశ్వరరావు 8143399089 నెంబరును సంప్రదించాలని కోరారు.

రాజధాని రైతులతో రేపు ముఖాముఖి

ప్రజాశక్తి - తుళ్లూరు : రాజధాని ప్రాంతం తుళ్లూరులో రైతులతో ముఖాముఖి కార్యక్రమం 26వ తేదీన నిర్వహించడం జరుగుతుందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వర రావు చెప్పారు. గురువారం మందడం రైతు దీక్షా శిబిరంలో రైతులకు మద్దతుగా సిపిఐ నాయకులు దీక్షల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ' రాష్ట్రాన్ని రక్షించండి - దేశాన్ని కాపాడండి' అంటూ ఈ నెల 17 వ తేదీ నుంచి సిపిఐ అధ్వర్యంలో విశాఖ నుంచి ప్రారంభమైన బస్సు యాత్ర సెప్టెంబర్ 8న తిరుపతిలో భారీ బహిరంగ సభతో ముగుస్తుందన్నారు. బస్సు యాత్ర ను విజయవంతం చేసే కార్యక్రమంలో భాగంగా ఈ నెల 26న తుళ్లూరులోని సాయిబాబా మందిరం సమీపంలో రైతులతో ముఖాముఖి నిర్వహించడం జరుగుతుందన్నారు. అమరావతి ఉద్యమం పై రాష్ట్ర ప్రభుత్వం అణచివేత వైఖరి గురించి రైతులు ముఖాముఖిలో వివరించాలన్నారు. వినాశనకర పాలన సాగిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ను అందరూ వ్యతిరేకించాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్,ముప్పాళ్ల శివ శంకరరావు పాల్గొన్నారు.రాష్ట్ర ఏకైక రాజధానిగా అమరావతిని కొనసాగించాలంటూ రైతులు,రైతు కూలీలు, మహిళలు చేస్తున్న దీక్షలు గురువారంతో 1346 వ రోజుకు చేరాయి.

గ్రామ రెవెన్యూ సహాయకుల వినతి

ప్రజాశక్తి-పెదకూరపాడు

పెదకూరపాడు మండల తహశీల్దార్ క్షమారాణికి మండల గ్రామ రెవెన్యూ సహాయకులు గురువారం వినతి పత్రం అందించారు. ఈ నెల 25వ తేదీన విజయవాడలో నిర్వహించే ధర్నాకు వెళుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు షేక్ బందగీ సాహెబ్ , మండల విఆర్ఎలు కొండలు, జానీ, సీతాపతి పాల్గొన్నారు.

క్విజ్ పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానం

ప్రజాశక్తి-పెదకూరపాడు

తెలుగు భాషా దినోత్సవ సందర్భంగా గురువారం సత్తెనపల్లిలోని శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో పెదకూరపాడు నియో జకవర్గస్థాయి ప్రతిభా పరీక్షలు నిర్వహిం చారు. ఈ పోటీల్లో పెదకూరపాడు, అమరావతి, క్రోసూరు, అచ్చం పేట, బెల్లంకొండ మండలంలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమానికి యల్లమంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులు రాగిపాటి మార్బుల్ జిల్లా కో-ఆర్డినేటర్ గా వ్యవహరించారు. తెలుగు భాషపై నిర్వహించిన క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ నెల 26న జరిగే జిల్లా స్థాయి పోటీల్లో వీరు పాలొననున్నారు. కార్యక్రమంలో పెదకూరపాడు మం డల విద్యాశాఖాధికారి ఏకుల ప్రసాదరావు చేతుల మీదగా బహుమతులు పంపిణీ చేశారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని తాళ్లూరులో శ్రీ వివేకానంద విద్యా నికేతన్ హైస్కూల్లో ఆదివారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు పాఠశాల చైర్మన్ దుర్గాప్రసాద్ గురు వారం ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరానికి విజయవాడకు చెందిన ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ ఎంజె నాయుడు, డాక్టర్ రవితేజ, డాక్టర్ వంశీకృష్ణ హాజరవ తారని, ఎముకల అరుగుదల పరీక్షలు నిర్వహించి మం దులు ఇస్తారని తెలిపారు. మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మిర్చి నర్సరీని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలం వెన్నాదేవి లో మిర్చి నర్సరీ ఫామ్ ను మాజీ ఎమ్మెల్యే వైవీ ఆంజనేయులు పరిశీలించారు. కంకణాలపల్లి మాజీ సర్పంచ్ కొబ్బరి సుబ్బారావు మిర్చి నర్సరీ పామ్ ను సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే వైవి ఆంజనేయులు గురువారం పరిశీలించారు. కొబ్బరి సుబ్బారావును అడిగి వివరాలు తెలుసుకున్నారు. వైవి ఆంజనేయులు వెంట టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ళ అమరేశ్వరరావు, తురకపాలెం సర్పంచ్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

26 నుంచి 'పాలవెల్లువ' రుణమేళాలు

- జగనన్న పాలవెల్లువ రుణ మేళాలపై అవగాహన కల్పించాలి
- సమీక్షలో జాయింట్ కలెక్టర్ ఆదేశాలు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

జగనన్న పాలవెల్లువ రుణమేళాపై జిల్లాలోని పశు పోషకులకు ప్రజలకు అవగాహన కల్పించి దరఖాస్తు చేసుకుని రాయితీలు పొందేలా అధికారులు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్ అన్నారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో గురువారం జగనన్న పాలవెల్లువ పై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26 నుండి జిల్లా లోని అన్ని జగనన్న పాలవెల్లువ పాలకేంద్రాల్లో రుణ మేళాలు నిర్వహించాలని ఆదేశించారు. 'పాలవెల్లువ'కు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి రుణాలు మంజూరు చేయించేందుకు సంబంధిత శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆదేశించారు. డిసిసిబి బ్యాంకు వారు దరఖాస్తులు స్వీకరించి తక్షణమే రుణం మంజూరు చేయా లని బ్యాంక్ అధికారులను ఆదేశించారు. లోన్ మేళాను మండల స్థాయి అధికారులు సమన్వయంతో నిర్వహిం చాలని అన్నారు. ఈ సందర్భంగా డిసిసిబి డిజిఎం లోన్ దరఖాస్తు చేసుకునేందుకు అర్హతలను వివరించారు. పశు సంవర్ధక శాఖ వారిని పాడిపశువుల కొనుగోలును బీమా సదుపాయాన్ని, వాటి ఆరోగ్య పరిరక్షణకు పర్యవేక్షించాలని ఆదేశించారు. వచ్చే నెల 15 లోగా రుణమేళాల దరఖాస్తు చేసుకోవాలని, పశువుల కొనుగోలుకు, వర్కింగ్ క్యాపి టల్ రుణాలు మంజూరు చేయాలని బ్యాంక్ అధికారులు ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో మూతబడిన జగనన్న పాల కేంద్రాలు తక్షణమే తిరిగి ప్రారంభించేందుక తీసు కోవాల్సిన చర్యల గురించి మండల స్థాయి అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి కె. కాంతారావు, డ్వామా పిడి జోసెఫ్ కుమార్ బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఎంపీడీవోలు, ఏపీఎంలు పశు వైద్యులతో మండల స్థాయి జగనన్న పాల వెల్లువ బృందంతో ఆ పథకంపై సమీక్షించారు. జగనన్న పాలవెల్లువలో పాల్గొని రైతులకు రుణ సదుపాయాలు కల్పించుటకు ఏపీసీఓబి సహకారంతో స్వల్ప కాలిక , దీర్ఘకాల రుణాలు మంజూరు చేయనున్న నేపథ్యంలో దీనిపై ప్రజలకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు.

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జెసి ఎ.శ్యాంప్రసాద్

'స్వమిత్వ' పనులు వేగవంతంగా జరగాలి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామాల్లో స్వమిత్వ కార్యక్రమం వేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో ఇళ్లు, ఖాళీ స్థలాలు, రహదారులు, ప్రభుత్వ, ప్రైవేట్ స్థలాలను గుర్తించి లబ్ధిదారులకు ప్రాపర్టీ కార్డులను జారీ చేయాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. స్వమిత్వ కార్యక్రమం, దాని విధి విధా నాలను తొలుత పూర్తిగా అవగాహన పెంచుకొని ఆ తరువాత క్షేత్ర స్థాయిలో కార్య చరణకు చర్యలు తీసు కోవాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా సర్వే, భూ రికార్డుల శాఖ అధికారి, జిల్లా నోడల్ అధికారి, ఆయా మండలాల తహశీల్దార్లు, మండల పరిషత్ అధికారులు, మండల సర్వే యర్లు, ఈవోపీఆర్డీ లు, సచివాలయం ఉద్యోగులు, డిజిటల్ అసిస్టెంట్లు అంతా సమన్వయంతో కలిసి పనిని విజయవంత గా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

సమావేశంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్

ఈ-పంట నమోదు విధానం పరిశీలన

పంట నమోదు విధానాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయ సంచాలకులు వి. హనుమంతరావు

ప్రజాశక్తి-బెల్లంకొండ

మండలంలోని నాగిరెడ్డిపాలెం, బెల్లంకొండ గ్రామాల్లో వ్యవసాయ సిబ్బంది ఈ-పంట నమోదు చేసే విధానాన్ని క్రోసూరు వ్యవసాయ సంచాలకులు వి. హనుమంతరావు గురువారం పరిశీలించారు. సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. గ్రామంలోని వేసిన అన్ని పంట లను సర్వే నంబర్ వారీగా సాగు చేసిన రైతుల పేరుపై పంట నమోదు చేయాలని, గ్రామంలోని సర్వే నంబర్లు అన్ని ఒక ప్రణాళిక ప్రకారంగా పంట నమోదు చేసి సకా లంలో పూర్తి చేయాలని అన్నారు. పంట నమోదు చేసే టప్పుడు పంట పేరు, రకము పేరు, నాటిన తేదీ, నీటి వసతి, అంతర పంటలు, మిశ్రమ పంటలు సక్రమంగా నమోదు చేయాలని చెప్పారు. రైతులు వారు వేసిన పంటల వివరాలు, ఆధార్, పాస్ బుక్, మొబైల్ నెంబర్ తోటి రైతు భరోసా కేంద్ర సిబ్బందిని సంప్రదించి వారి పంటలు సక్రమంగా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖాధికారి డి.కృష్ణయ్య, గ్రామ వ్యవసాయ సిబ్బంది అయ్యప్ప, శ్యాంప్రకాష్, రైతులు హనుమంతరావు, మహమ్మద్, రామిరెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

అందుబాటులో ఎరువులు

యలమందలో జరిగిన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళి మాట్లాడుతూ అన్ని రైతు భరోసా కేంద్రాలలో రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. రైతు భరోసా కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని, సాగు చేస్తున్న పంటలను తప్పకుండా ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలని రైతు లకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా శిక్షణ అధికారిణి కోఆర్డినేటర్ ఎం.శివకుమారి, నరసరావుపేట ఎడిఏ పి. మస్తానమ్మ, మండల వ్యవసాయ అధికారి వి. నరేంద్ర బాబు, నరసరావుపేట తహశీల్దార్ ఆర్.వి. రమణ నాయక్, వ్యవసాయ విస్తరణ అధికారులు బ్రహ్మయ్య పాల్గొన్నారు.

గ్రామాల్లో అధికారుల బృందం పర్యటన

ప్రజాశక్తి -అమరావతి

మండల పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం మండల ఎంపిడిఒ పి.ఉమాదేవి నేతృత్వంలో అధికారుల బృందం పర్య టించారు. వైకుంఠపురం, లేమల్లె, చావపాడు, ఎండ్రాయి, కర్ల పూడి గ్రామాల్లో జగనన్న కాలనీలు, జగనన్న పాలవెల్లువ, జగ నన్న గోరుముద్ద, పలు పాఠశాలలో జరుగుతున్న నాడు- నేడు పనుల్లో భాగంగా అదనపు తరగతి గదుల నిర్మాణానికి స్థలాల పరిశీలన,డ్రైనేజీ, రోడ్లు తదితర మౌలిక సదుపాయాల గురించి సంబంధిత అధికారులకు ఎంపిడిఒ పలు సూచనలు చేశారు. అలాగే, గ్రామాల్లో సొంత నివేసన స్థలాలు కలిగి ఉండి ఇల్లు ప్రభుత్వ సహాయంతో నిర్మించుకునేందుకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను గుర్తించి హౌసింగ్ శాఖ ద్వారా ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా తగిన చర్యలు తీసుకోవాలని హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావును ఆదేశించారు. ఆయా కార్యక్రమాలలో మండల విద్యాశాఖ అధికారులు శ్రీనివాసరావు-1, శివ బాబు-2, పంచాయతి కార్యదర్శులు, ఇంజనీరింగ్ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఉచిత మెగా పశువైద్య శిబిరం

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని రుద్రవరంలో ఉచిత మెగా పశు వైద్యశిబిరం, పశువిజ్ఞాన సదస్సు కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని రుద్రవరం గ్రామ సర్పంచ్ రాప్రోలు కృష్ణారెడ్డి ప్రారంభించారు. పశువైద్యులు డాక్టర్. పుల్లారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పశువైద్య శిబిరానికి ముఖ్యఅతిథులుగా జిల్లా పశువైద్య ఉప సంచా లకులు సి.హెచ్.నరసింహులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప సంచాలకులు మాట్లాడుతూ పశు వులలో సీజనల్ గా వచ్చే వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండి జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. మొబైల్ వెట ర్నరీ అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని , సబ్సిడీ పై గడ్డి కోసే యంత్రాలు,పెయ్యదూడల పోషణ గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా శిబిరంలో 22 పశువులకు గర్భకోశ పరీక్షలు,37 జనరల్ కేసులు,40 గొర్రెలకు నట్టల మందు పంపిణీ చేశారు. వైద్య శిబిరంలో పశు సహాయ సంచాలకులు ఎం.శ్రీనివాసరావు, ముప్పాళ్ల పశువైద్యులు డాక్టర్ కరుణాకర్ రెడ్డి,డాక్టర్ నాగేశ్వరరావు,పశువైద్య సిబ్బంది ప్రసాద్, వీరబ్రహ్మం, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

జెడ్‌పి పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ

ప్రజాశక్తి - మాచర్ల : పట్టణంలోని జెడ్‌పి పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని మున్సిపల్ కమిషనర్ రమణబాబు, ఎంఇఒ-2 ఎ.సురేష్‌బాబు గురువారం తనిఖీ చేశారు. భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని, పౌష్టికాహారాన్ని విద్యార్థులందరూ తినాలని సూచించారు.

నిర్ణీత గడువులోగా సర్వే చేపట్టాలి

సర్వేయర్లతో సమీక్షలో ఎమ్మెల్యే ఆర్కే

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో నిర్ణీత గడువు లోగా సర్వేలు చేపట్టి ప్రజా మన్ననలను పొందాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావుతో కలిసి ఆయన గురువారం కార్పొరేషన్ పరిధిలోని సచివాలయాల సర్వేయర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలో ప్రజలు వారి స్థలాలు, పొలాల సర్వేకు సంబంధించి ఇబ్బందులు పడుతున్నారని, కొందరు దరఖాస్తుదారులు స్పందన కార్యక్రమంలో కూడా ఫిర్యాదులు చేశారని గుర్తుచేశారు. మంగళగిరి మండల, అర్బన్ సర్వేయర్ పోస్టులు గత కొన్ని నెలలుగా ఖాళీగా ఉన్న నేపథ్యంలో ఆయా పోస్టులు భర్తీ

సమీక్షలో ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సి హనుమంతరావు

చేయాలని కమిషనర్ ల్యాండ్ సర్వేయర్స్ సిద్దార్థ జైన్ ను ఇటీవల కోరారని, దీనిపై స్పందించిన ఆయన మంగళగిరి రూరల్ సర్వేయర్ పోస్టును భర్తీ చేసినట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా భూ సర్వే జరుగుతున్న నేపథ్యంలో ల్యాండ్ సర్వేయర్ల కొరత ఉందని, దీంతో, ప్రస్తుత మండల సర్వేయరే కార్పొరేషన్ ఇన్‌ఛార్జి సర్వేయర్‌గా కొనసాగనున్నారని చెప్పారు. ఈ విషయమై కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డితో మాట్లాడటం జరిగిందని, ఒకటి రెండు రోజుల్లో ఇందుకు సంబంధించిన ఆర్డర్ రానుందని అన్నారు. కార్పొరేషన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న సుమారు 200 సర్వే దరఖాస్తులను వచ్చే నెల 5వ తేదీ నాటికి పరిష్కరించాలని, ఇకపై సర్వే కోసం నూతనంగా వచ్చే దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు.

సర్వే విషయంలో పారదర్శ కంగా వ్యవహరించాలని, ఎవరైనా దరఖాస్తుదారులు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మనుషుల మని చెప్పినా నియమ నిబం ధనల మేరకే సర్వే చేపట్టాలని ఆదేశించారు. సర్వే కోసం దరఖాస్తుదారుల వద్ద నుంచి ఎటువంటి లంచాలు ఆశించ కుండా బాధ్యతగా సర్వే చేపట్టి ప్రజా మన్ననలను పొందా లని సూచించారు. సమావేశంలో మంగళగిరి- తాడే పల్లి తహశీల్దార్లు జీవీ రామ్ ప్రసాద్, నాగిరెడ్డి, ఏసీపీ వెంక టేశ్వర్లు, మండల సర్వేయర్ హనుమంతరావు పాల్గొన్నారు.

కవి ఆళ్లకు ఎస్‌వి రంగారావు పురస్కారం

ప్రజాశక్తి-తెనాలి

పట్టణానికి చెందిన కవి, రచయిత ఆళ్ళ నాగేశ్వరరావు ఎస్‌వి రంగారావు జీవిత సాఫల్య పురస్కారానికి ఎంపి కయ్యారు. హైదరాబాద్‌కు చెందిన అభి లాష హెల్పింగ్ హాండ్స్ సంస్థ ఆళ్లకు ఈ పురస్కారాన్ని ఈ నెల 27న హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించే కార్య క్రమంలో అందజేయ నుంది. ఈ మేరకు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎస్ సరోజమ్మ ఆహ్వాన పత్రాన్ని, ఎంపిక ధ్రువీకరణను పంపినట్లు గురువారం నాగేశ్వరరావు తెలిపారు.

ప్లేస్ మెంట్ పొందిన వారితో ఛాన్సలర్ విశ్వనాథన్ తదితరులు

విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

ప్రజాశక్తి - తుళ్లూరు

ప్రతిభావంతులైన విద్యార్థులను కలిగివున్న విఐటి విశ్వవిద్యాలయం వైపు దేశంలోని ప్రముఖ రిక్రూటర్‌లు చూస్తున్నారని ఛాన్సలర్ డాక్టర్ జి.విశ్వనాథన్ అన్నారు. రాజధాని అమరావతి లోని విఐటి విశ్వవిద్యాలయంలో గురువారం ప్లేస్‌మెంట్స్,ఉన్నత విద్యలో విద్యార్థులు సాధించిన విజయాలపై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథన్ మాట్లాడుతూ, విద్యార్థుల ఉపాధి అవకాశాలను మెరుగుపరచదానికి కెరియర్ డెవలప్‌మెంట్ సెంటర్ (సిడిసి) దోహదపడుతుందని, ట్రైనింగ్స్,నైపుణ్యాబివృద్ధికి వివిధ రకాల కోర్సులలో శిక్షణ ఇప్పించటంలో విద్యార్థులకు అండగా ఉంటూ దేశ,విదేశాలలో అగ్రశ్రేణి కంపెనీలలో ఉద్యోగం సంపాదించడానికి విద్యార్థులకు సహాయం చేస్తుందని చెప్పారు.వెనుకబడిన గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను ఉచితంగా అందించాలనే లక్ష్యంతో సపోర్టెడ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ రూరల్ స్టూడెంట్స్ అనే ప్రత్యేక కార్యక్రమాన్ని విఐటి ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అర్హులైన విద్యార్థినీ,విద్యార్థులకు వంద శాతం అకాడమిక్, హాస్టల్ ఫీజులతో పాటు ప్రాథమిక వైద్య ఖర్చులను విఐటి యాజమాన్యమే భరిస్తుందని చెప్పారు. ఈ ఏడాది ఈ స్టార్స్ కార్యక్రమం ద్వారా చదువుకున్న విఐటి విశ్వవిద్యాలయ విద్యార్థులలో 90 శాతం మంది జాతీయ, బహుళజాతి కంపెనీలలో ఉద్యోగాలను సాధించారని వివరించారు. అనంతరం, విఐటి కెరీర్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్ రాజ్‌కుమార్, విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్ వి కోటారెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంట మాట్లాడారు. కార్యక్రమంలో రమణి బాలసుందరం (ట్రస్టీ, విఐటి-భోపాల్), డాక్టర్ ఆజాద్ (అసిస్టెంట్ డైరెక్టర్ ,కెరీర్ డెవలప్‌మెంట్ సెంటర్) డాక్టర్ అనుప్రియ (డిప్యూటీ డైరెక్టర్ - శిక్షణ, కెరీర్ డెవలప్‌మెంట్ సెంటర్), శ్రీనివాస్ రెడ్డి (కోఆర్డినేటర్ - కెరీర్ డెవలప్‌మెంట్ సెంటర్), డాక్టర్ అనిల్ నేగి (కోఆర్డినేటర్ - కెరీర్ డెవలప్‌మెంట్ సెంటర్) పాల్గొన్నారు.

అసెంబ్లీ, సచివాలయం పారిశుధ్య కార్మికుల నిరసన

ప్రజాశక్తి - తుళ్లూరు

అసెంబ్లీ,సచివాలయంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు పెండింగ్ పీఎఫ్,జీతం తక్షణమే చెల్లించాలని సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.భాగ్యరాజు డిమాండ్ చేశారు.ఈ మేరకు కార్మికులతో కలిసి గురువారం సచివాలయం దగ్గర నుంచి మందడం సెంటర్ వరకు సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా భాగ్యరాజు మాట్లాడుతూ, సచివాలయంలో పనిచేస్తున్న కార్మికులకు గత రెండు నెలలుగా జీతాలు చెల్లించడం లేదన్నారు. ట్రిబుల్ ఎస్ కంపెనీ వచ్చి 9 నెలలు గడుస్తున్నా ఆరు నెలల పిఎఫ్ ఇవ్వలేదని, ప్రతినెల 5వ తేదీ లోపు జీతాలు ఇవ్వమని అడిగితే నెలల తరబడి కార్మికులకు జీతాలు ఇవ్వకపోతే కుటుంబాలు ఎలా గడుస్తాయని ప్రశ్నించారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగినప్పటికీ

పారిశుధ్య కార్మికుల నిరసన ప్రదర్శన

కార్మికులకు జీతాలు సక్రమంగా అందడం లేదని అన్నారు.కార్మికులకు రూ.21 వేలకు జీతాన్ని పెంచాలని, కాంట్రాక్టర్ మారినప్పుడల్లా కార్మికులు పిఎఫ్ , ఈఎస్ఐ, జీతాల విషయంలో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వమే నేరుగా జీతభత్యాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

'ప్రజలను మోసం చేసిన ఎమ్మెల్యే'

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

సామాన్య ప్రజలను పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యమోసం చేశారని టిడిపి సీనియర్ నేత, పొన్నూరు మాజీ శాసనసభ్యుడు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ విమర్శించారు. పొన్నూరులోని మున్సిపల్ కార్యాలయం వద్ద గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పట్టణంలో రోడ్డు విస్తరణ పేరుతో ప్రజలను భయ భ్రాంతులకు గురిచేసి వికృత ఆనందం పొందుతున్నారని ఎమ్మెల్యేపై విమర్శలు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం నుంచి రోడ్లు భవనాల శాఖ ఒక్క రూపాయి నిధులను విడుదల చేసిన దాఖలాలు లేవని, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని మున్సిపల్

అధికారులు చెబుతున్నారని, నిధులు రాకుండా భవనాలను కూల్చివేసి వాటి యజమానులను ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు.రోడ్డు విస్తరణ పేరుతో జరిగిన విధ్వంసంలో భాగస్వాములైన అధికారులు జైలుకుపోక తప్పదని , మున్సిపల్ కమిషనర్ తన విధులను విస్మరించి ఇష్టా రీతిన వ్యవహరించారని, అందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

కెఎల్‌యును సందర్శించిన డాక్టర్ రెనాటా టిచా

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

అమెరికాలోని ఇన్‌స్టిట్యూట్ ఆన్ కమ్యూనిటీ ఇంటిగ్రేషన్ లో రీసెర్చ్ డైరెక్టర్ పని చేస్తున్న డాక్టర్ రెనాటా టిచా తన రెండు రోజుల పర్యటనలో భాగంగా గురువారం వడ్డేశ్వరంలోని కెఎల్ యూనివర్సిటీ క్యాంపస్‌ని సందర్శిం చారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ ఇంటిగ్రేషన్, అసిస్టివ్ టెక్నాలజీ అనే అంశంపై విద్యార్థులను ఉద్దేశించి, సాంకేతిక విద్యలో కమ్యూనిటీ ఇంటిగ్రేషన్, జీవన నాణ్యతను మెరుగుపరచడానికి సాంకేతి కతను ఉపయోగించడం అనే అంశంపై అధ్యాపకులను ఉద్దే శించి ఆమె ప్రసంగించారు. సహాయక, అడాప్టివ్ టెక్నాలజీల రంగాల్లో మరింత పని చేయడం వలన ఇలాంటి అంతర్జాతీయ సహకారాల ద్వారా ఈ రంగంలో గొప్ప పురోగతి సాధించ వచ్చనే ఆశాభావం వ్యక్తం చేశారు. కెఎల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి. పార్ధసారధి వర్మ మాట్లాడుతూ విద్యా ర్థులు, అధ్యాపకులు మిన్నెసోటా విశ్వవిద్యాలయం వంటి నాణ్య మైన విద్యా సంస్థలతో కలిసి పని చేయడం వలన పరిశోధనా రంగాలలో అభివృద్ధి చెందవచ్చుని అన్నారు. అనంతరం అంతర్జాతీయ పౌరసంబంధాల డైరెక్టర్, ఎంహెచ్.ఎస్ డీన్ డాక్టర్ ఎం. కిషోర్ బాబు మాట్లాడారు. గాయపడిన వారికి, వృద్ధాప్యం కారణంగా వికలాంగులైన వారికి డాక్టర్ రెనాటా టిచా చేసిన సేవలకు, పునరావాస ఇంజనీరింగ్, రోబోటిక్స్ రంగాలలో ఆమె ప్రదర్శించిన నైపుణ్యానికి అధ్యాపకులు, విద్యార్థులు తమ అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ పౌర సంబంధాల కార్యాలయ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జయ ప్రకాష్ జాలా కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ కార్య క్రమంలో విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ, ప్రో వైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

'వైసిపి పాలనలో ప్రజలకు అష్టకష్టాలు'

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వైసిపి పాలనలో రాష్ట్ర ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ అన్నారు. గురువారం అర్బన్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ చంద్రబాబు పాలనతోనే ప్రజల కష్టాలు గట్టెక్కుతాయన్నారు. నవరత్నాల పేరుతో రాష్ట్ర ప్రజలను రోడ్డున పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధిని గాలికొదిలేసి అక్రమ ధనార్జన లక్ష్యంగా వైసిపి నాయకులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డి నిజాయితీగా గెలిచే ధైర్యం లేక అక్రమంగా ఓట్లను తొలగిస్తూ, దొంగ ఓట్లను సృష్టి స్తున్నారని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ చేపట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ మహాశక్తి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో ఒక మైలురాయిగా జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కె. వెంకట్, టి.సుబ్బారావు, షేక్ కరిముల్లా, వై.నాగేశ్వరరావు, ఎస్సీ సెల్ నాయకులు రవి, బి.మధు, కె.శేఖర్, వై. రమేష్, బి.శివరాం, పి.రాము, నారాయణరెడ్డి, యు. శీను పాల్గొన్నారు

రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్‌కు శంకుస్థాపన

ప్రజాశక్తి-తెనాలి

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో తెనా లిలో బ్లడ్ బ్యాంక్ అందు బాటులోకి రానుంది. స్థానిక పాత ప్రభుత్వ వైద్య శాల ఆవ రణలో బ్లడ్ బ్యాంక్ నిర్మా ణానికి మున్సిపల్ చైర్పర్సన్ సయ్యద్ ఖలేదా నసీం గురు వారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానం తో సమానమని, ఇప్పటివరకు రక్తం అవసరమైతే గుంటూరు, విజయవాడ ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంద న్నారు. దానిని అధిగమించి తెనాలిలోనే రెడ్ క్రాస్ ఆధ్వ ర్యంలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయడం అభినందనీయమని, స్థలాన్ని కేటాయించిన ఎమ్మెల్యే శివ కుమార్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ చైర్మన్ ఎం.భానుమతి మాట్లాడుతూ రూ. 72 లక్షల అంచనాతో బ్లడ్ బ్యాంక్ నిర్మిస్తున్నట్లు చెప్పారు. దసరా నాటికి ప్రజలకు అందుబాటులోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, హ్యాపీ హాస్పిటల్ అధినేత డాక్టర్ పవని ప్రియాంక, డాక్టర్ బీడి జాన్, తేజో మెడికల్స్ అధినేత జె. శ్రీను, కౌన్సిలర్ కె.సుజాత, కె.శ్రీను పాల్గొన్నారు.

'తెలుగు యువత' మహేష్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-మంగళగిరి: తెలుగు యువత నియోజక వర్గ అధ్యక్షులు పడవల మహేష్ జన్మదిన వేడుకలు గురు వారం మంగళగిరి టిడిపి నియోజకవర్గ కార్యా లయంలో జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు జి.ధనుంజయరావు, డాక్టర్ ఎం.వెంకటేశ్వరావు, కె.అంకమ్మ రావు, బి వినోద్, ఎం.సత్యనారాయణ, టి.జానకిదేవి పాల్గొన్నారు.

బీఎస్సీ , బీకాం గ్రూపుల్లో

కృష్ణవేణి విద్యార్థులకు బంగారు పతకాలు

విద్యార్థులకు కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ అభినందనలు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

జె రమ్యకృష్ణ

డి శివకళ్యాణి

స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థులు బీఎస్సీ మరియు బీకాం గ్రూపులలో అత్యధిక మార్కులు సాధించి బంగారు పతకాలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 29న ఆచార్య నాగార్జున యూనివర్సిటీ 39,40 స్నాతకోత్సవంలో బిఎస్సి గ్రూపులో అత్యధిక మార్కులు సాధించిన జాజం రమ్యకృష్ణ, ముక్కవల్లి అనురాధ అదేవిధంగా బికామ్ గ్రూపులో అత్యధిక మార్కులు సాధించిన జోగిపర్తి సాయి కళ్యాణి, బి బాల నాగయ్య, పోలిశెట్టి సీతారామాంజనేయులు మెమోరియల్ బంగారు పతకాలకు ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ కె నాసరయ్య, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాల్ నాతాని మాట్లాడుతూ తమ కళాశాలలో అనుభవం కలిగిన అధ్యాపకులచే విద్యాబోధన అందిస్తున్నామని విద్యతో పాటు ఆటపాటలకు ప్రాధాన్యతనిస్తున్నామని తెలిపారు.

రాకేష్ విద్యాసంస్థల అధినేతకు పిహెచ్‌డి ప్రదానం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో పరిశోధన చేసి గ్రంథం సమర్పించిన నాగోతి వెంకటేశ్వరరావుకు పిహెచ్‌డి ప్రదానం చేసినట్లు రీసెర్చ్ సెల్ కోఆర్డినేటర్ పి కిరణ్మయి గురువారం తెలిపారు. విజయవాడ పాతబస్తీకి చెందిన రాకేష్ విద్యా సంస్థల అధినేత, రుత్విక్స్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ అండ్ కరెస్పాండెంట్‌గా నాగోతి వెంకటేశ్వర రావు (ఎన్.వి.రావు) వ్యవహరిస్తున్నారు. ఆచార్య ఆర్ శివరాం ప్రసాద్ గైడెన్స్‌లో వెంకటేశ్వరరావు పిహెచ్‌డి పూర్తి చేశారు. డాక్టరేట్ అందుకోవడం పట్ల ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

విజ్ఞాన్స్‌లో పీజీ డిప్లమో బయోటెక్నాలజీ కోర్సు ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

కోర్సు కరపత్రాలు విడుదల చేస్తున్న వీసీ, తదితరులు

వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో పీజీ డిప్లమో ఇన్ బయోటెక్నాలజీ కోర్సును ప్రారంభిస్తున్నామని వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పీజీ డిప్లమో ఇన్ బయోటెక్నాలజీ కోర్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. బీఎస్సీ లైఫ్ సైన్సెస్ (బోటనీ, జూవాలజీ, మైక్రో బయోలజీ, బయోటెక్నాలజీ, బయోకెమిస్ట్రీ) పూర్తిచేసిన విద్యార్థులు ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మారుతున్న ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా బీఎస్సీ పూర్తిచేసిన విద్యార్థులను తీర్చిదిద్దటానికే ఈ కోర్సును డిసెంబర్ నుంచి ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. పీజీ డిప్లమో ఇన్ బయోటెక్నాలజీ కోర్సును పూర్తి చేసిన విద్యార్థులు బీటెక్ బయోటెక్నాలజీ కోర్సుతో సమానమవుతారన్నారు. దీని ద్వారా బయోటెక్నాలజీలో ఎంటెక్ గానీ ఎంఎస్ ప్రోగ్రామ్స్ చేయడానికి అర్హత సాధిస్తారన్నారు. చివరి సెమిస్టర్‌లోని ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ ద్వారా ప్రముఖ బయోటెక్నాలజీ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని వెల్లడించారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు వివరాలకు 9000390204, 8019963972 సంప్రదించవచ్చునని తెలియజేశారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.

రైతులకు పెట్టుబడి తగ్గింపే లక్ష్యం

తెగుళ్ల నివారణకు ట్రైకలర్ ఉత్పత్తుల విడుదల

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మీడియా సమావేశంలోమాట్లాడుతున్న విమల్‌కుమార్

రైతులకు పెట్టుబడి వ్యయం తగ్గింపు లక్ష్యంతో నూతనంగా ఆవిష్కరించిన ఉత్పత్తుల ద్వారా అన్ని రకాల పంటలపై చీడపీడల నివారణకు ట్రైకలర్ ఉత్పాదకాలు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నాయని బెస్టు ఆగ్రో లైఫ్ కంపెనీ మేనేజింగ్ డైరక్టరు అలవాది విమల్‌కుమార్ తెలిపారు. స్థానిక ఆటోనగర్‌లోని ఒక ఫంక్షన్ హాలులో శుక్రవారం కంపెనీ ప్రతినిధులు,డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలోఆయన మాట్లాడారు. తమ సంస్థ పరిశోధన, పర్యావరణ అనుకూలమైన ఉత్పత్తులను రూపొందించడంతోపాటు రైతుల శ్రేయస్సులను దృష్టిలో పెట్టుకుని తక్కువ ధరకు నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తుందన్నారు. పురుగుమందుల వినియోగం వల్ల ప్రజల ఆరోగ్యానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడటమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. నాణ్యతతోకూడిన అధిక దిగుబడి సాధించడానికి అనువైన మందులను మాత్రమే ఉత్పత్తి చేస్తున్నట్టు తెలిపారు. అన్నిరకాల పంటలపై చీడపీడలు, తెగుళ్లనివారణకు ట్రైకలర్ టూ ప్లస్ ఒన్ ఉత్పత్తి మార్కెట్లోకి విడుదల చేసినట్టు తెలిపారు. సల్ఫర్ ఉత్ప్రేరకంగా పనిచేస్తూ రెండు శిలీంధ్ర నాసినుల పనితనాన్ని రెట్టింపు చేస్తుందన్నారు. ఈ మందును ప్రతి ఎకరాకు 330 మిల్లీ లీటర్ల చొప్పున పిచికారి చేయాలన్నారు. ఎగ్జిక్యూటివ్ డైరక్టరు ఎస్.బి.వి.ఆర్. ప్రసాద్, ఉపాధ్యక్షులు సతీష్‌కుమార్, నేషనల్ మార్కెటింగ్ మేనేజరు సారా నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

లబ్ది అందని అర్హులకు నిధులు జమ

ప్రజాశక్తి-గుంటూరు

లబ్ధిదారులకు మెగా చెక్కును అందచేస్తున్న కలెక్టర్, ప్రజాప్రతినిధులు

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ క్యాలెండర్ రూపొందించి, క్రమం తప్పకుండా వివిధ సంక్షేమ పథకాలను లబ్దిదారులకు అందజేస్తున్నారని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం ముఖ్యమంత్రి తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 2022 డిసెంబర్ నుండి 2023 జులై వరకూ అమలైన వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి ఏ కారణం చేతనైనా లబ్ది అందని అర్హులకు బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాల్లో నగదు జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని గుంటూరు కలెక్టరేట్ నుండి కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, నగర మేయర్ కావటి మనోహర నాయుడు, ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, కిలారి వెంకట రోశయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, ఈ క్రమంలో ఎక్కడైనా పొరపాటున ఏ కారణం చేతనైనా అర్హత వుండి ఏ ఒక్క సంక్షేమ పథకం లబ్ది దారులకు అందకుండా వుంటే వారికి న్యాయం చేయడానికి మరో అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం వారి ఖాతాల్లోనూ నగదు జమ చేసే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ప్రస్తుతం ఇది నాలుగో విడత కార్యక్రమన్నారు. ఇందులో జిల్లాలో అమ్మఒడి, చేదోడు , ఈబీసీ నేస్తం, నేతన్న నేస్తం, వైయస్సార్ ఆసరా, జనగన్న వసతి దీవెన, విద్యా దీవెన, రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ పథకాల ద్వారా మొత్తం 10,548 మంది లబ్దిదారులకు రూ.11,50, 26,896లు డీబీటీ ద్వారా నేరుగా వారి ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. అలాగే క్రొత్తగా మంజూరు చేసిన 9,706 పెన్షన్లు, 8,372 రైస్ కార్డులు, 2,713 డా. వైయస్సార్ ఆరోగ్య శ్రీ కార్డులు , ఇళ్ల స్థలాలు వెరిఫికేషన్ పూర్తి చేసిన లబ్దిదారులకు పట్టాల పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. అనంతరం లబ్దిదారులకు చెక్కును అందచేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కృష్ణ బలిజ, పూసల కార్పోరేషన్ చైర్ పర్సన్ కోలా భవానీ మణికంఠ, విభిన్న ప్రతిభావంతులు సీనియర్ సిటీజన్ సహాయ కార్పొరేషన్ చైర్ పర్సన్ ముంతాజ్ పఠాన్, వైసిపి తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ వైద్యుడు విధానంతో మెరుగైన సేవలు

జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న కలెక్టర్

కుటుంబ వైద్యుడు విధానం (ఫ్యామిలి ఫిజీషియన్ కాన్సెప్ట్) క్యాంపుల వలన గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ముగింటకే మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్ రెడ్డికి తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి జవహర్‌రెడ్డి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, వైద్య ఆరోగ్య, విద్యాశాఖ , హౌసింగ్, జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై జిల్లాల వారీగా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుండి కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, జేసీ రాజకుమారితో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య, ఆరోగ్య శాఖలో అమలు చేస్తున్న కుటుంబ వైద్య విధానం సత్ఫలితాలను ఇస్తుందన్నారు. కుటుంబ వైద్యుడు విధానం క్యాంప్ జరిగే ప్రాంతాలకు ఆరోగ్య కార్యకర్తలు, ఏఎన్ఎంలు ప్రజలను వైద్య పరీక్షల కోసం తీసుకు వస్తున్నారన్నారు. వైద్య సేవలతో పాటు అవసరమైన మందులు అందిస్తున్నారని, గ్రామాల్లో పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థులకు ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నారన్నారు. జిల్లాలో కుటుంబ వైద్యుడు విధానం క్యాంపుల నిర్వహణపై రెండు గ్రామాల్లో నిర్వహించిన సర్వేలో 25 శాతం మంది ఎక్సలెంట్ అని, 30 శాతం మంది వెరీగుడ్ అని, 32 శాతం గుడ్ అని, 1.7 శాతం మంది సక్రమంగా లేదని తెలిపారన్నారు. జిల్లాలో జగనన్నకు చెబుదాం అర్జీల పరిష్కారానికి సంబంధించి ఓబులునాయుడు పాలెంలోని కాలనీలో నివాసం వుంటున్న కుటుంబా లకు సచివాలయంలో మ్యాప్ కాలేదని ,వారికి ఆధార్ కార్డు, సంక్షేమ పథకాలు అమలు జరగడం లేదని వచ్చిన అర్జీపై పూర్తిస్థాయిలో విచారించి వివరాలు తెలుసుకొని అక్కడి కుటుంబాలన్నింటిని సమీపంలోని సచివాలయంలో మ్యాప్ చేయడం జరిగిందన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జెడ్పీ సిఈఓ జె.మోహన్‌రావు పాల్గొన్నారు.

జిజిహెచ్ గైనిక్ విభాగంలో లోపాలు సరిదిద్దుతాం

త్వరలో ఖాళీలను భర్తీ చేస్తాం : సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు ప్రభుత్వాస్పత్రి కుటుంబ సంక్షేమ విభాగంలో ఖాళీలను త్వరలో భర్తీ చేయనున్నట్టు సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ ప్రకటించారు. ఆసుపత్రి లోని కుటుంబ సంక్షేమ విభాగంలో ఒపి సేవలను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రతి విభాగాన్ని తనిఖీలు చేస్తున్నప్పుడు అనేక లోపాలు గుర్తిస్తున్నామని చెప్పారు. ప్రతి చోట సమస్యలు కనపడుతున్నాయని వాటిని పరిష్కారం చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. రెండు రోజుల క్రితం ఈ విభాగాన్ని పరిశీలన చేసినప్పుడు అనేక లోపాలు కనపడ్డాయని ఆయన చెప్పారు. ఈ విభాగం లో 10 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు గుర్తించామని ఆయన చెప్పారు. అందులో నలుగురు వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని వీటిని భర్తీ చేసేందుకు హెచ్ డి ఎస్ చైర్మన్, జిల్లా కలెక్టర్, డి యం ఈ కు ప్రతిపాదనలు పంపిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఒక డాక్టర్‌కు ఆరోగ్యం సరిగా లేకపోవడంతో ఈ హెచ్ ఎస్ విభాగం లో పని చేస్తున్నారన్నారని అన్నారు. మరో వైద్యుడు డాక్టర్ గురు ప్రసాద్ తరచూ గైర్హాజరు అవుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని ఆయన అన్నారు. ఇంకా ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను భర్తీ చేయాల్సి ఉందని ఆయన చెప్పారు. కొంతమంది ఉద్యోగులు రావడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. ఉద్యోగానికి రాని వారు మాత్రమే ఆందోళనకు గురవుతారని ఆయన అన్నారు. బాధ్యతగా పనిచేస్తే ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం ఉండదని ఆయన చెప్పారు. ఈ విభాగానికి అవసరమైన సదుపాయాలను అందుబాటులోకి తీసుకుని వస్తామని ఆయన చెప్పారు. కెమెరా హెడ్, మానిటర్, ల్యాప్రోస్కోపిక్‌లు ఇస్తామని ఆయన చెప్పారు. కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలను వేగవంతం చేయాలన్నారు. రోజుకు పది నుంచి 15 ఆపరేషన్‌లు చేయాలనీ ఆయన సూచించారు. వైద్యులు రోగులకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని ఆయన చెప్పారు. తల్లీబిడ్డల కోసం వాహనం పంపిస్తున్న మాదిరిగా ట్యూబెక్టమి చేసిన వారికి కూడా వాహనం పంపించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ఈ విషయాన్నీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లినట్లు ఆయన చెప్పారు. సూపరింటెండెంట్ వెంట సివిల్ సర్జన్ ఆర్ఎంఒ డాక్టర్ సతీష్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశా సజని ఉన్నారు.